
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 316 | ది. 15-2-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూల్చివేత



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) :** రాజధానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలు నేలమట్ట మయ్యాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. 1952లో కట్టిన సికింద్రాబాద్ స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు కూల్చివేశారు. దీంతో అప్పటి కళలు, సంస్కృతి ఉట్టిపడేలా నిర్మించిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. 1874లో అప్పటి నిజాం నవాబు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు.

# "సుప్రీం" బోనులో "ఈసీ"

**ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భాల్లో తప్ప వినబడని ఎన్నికల సంఘం(ఈసీ) పేరు ఇటీవలి కాలంలో తరచు వార్తల్లోకెక్కుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ప్రచారం వరకూ... ఆ తర్వాత ఎన్నికల్లో పోలైన వోట్ల శాతం, వాటి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకూ అన్ని దశల్లోనూ ఈసీపై నిందలు తప్పటం లేదు. తాజాగా ప్రజాతంత్ర సంస్కరణల సంఘం (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా ఈవీఎంల పరిశీలన ప్రక్రియ అమల వుతుండగా వాటి డేటాను తొలగించ వద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించాల్సి వచ్చింది. నిరుడు ఏప్రిల్‌లో ఈ విషయమై ఇచ్చిన ఆదేశాలను సరిగా అర్థం చేసుకుని, సక్రమంగా పాటిస్తే ఇలా చెప్పించుకోవాల్సిన స్థితి ఈసీకి ఉండేది కాదు.**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) :** ఈవీఎంలనూ, దానికి అనుసంధానించి వుండే ఇతర యూనిట్లనూ భద్రపరిచే విషయమై సుప్రీంకోర్టు అప్పట్లో కీలక ఆదేశాలిచ్చింది. అవి సరిగా పాటించటం లేదని ఏడీఆర్ మరోసారి కోర్టును ఆశ్రయించింది. ఎన్నికల్లో పరాజితులై 2, 3 స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కనుక ఆ ఎన్నికను సవాలు చేసిన సందర్భాల్లో తనిఖీ చేయడానికి అనువుగా ఈవీఎంలతోపాటు, వాటిలో పార్టీల గుర్తులను లోడ్ చేయటానికి ఉపయోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను సైతం 45 రోజులపాటు భద్రపరచాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది. ఎన్నికల ఫలితంపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయటానికి పరాజిత అభ్యర్థులకుండే 45 రోజుల వ్యవధిని దృష్టిలో పెట్టుకుని ధర్మాసనం ఇలా ఆదేశించింది. అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని 5 శాతం ఈవీఎంలు, ఎస్ఎల్‌యూలను ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చని సూచించింది. వీవీ ప్యాట్ స్లిప్‌లను లెక్కించే యంత్రాలు సమకూర్చుకునే ఆలోచన చేయాలని కూడా ఆ సందర్భంగా కోరింది. ఈ ఆదేశాల ఆంతర్యమేమిటో సు-స్పష్టం. ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడమే కాదు... అలా జరిగినట్టు కనబడాలంటే అంతా పారదర్శకంగా ఉండాలన్నది ధర్మాసనం ఉద్దేశం. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల అనంతరం ఈవీఎంలూ, వీవీప్యాట్‌లూ, ఎస్ఎల్‌యూల పరిశీలన విషయంలో ఈసీ కొన్ని నియమ నిబంధనలు విడుదల చేసింది. న్యాయస్థానం ఆదేశాలకూ, ఆ నియమ నిబంధనలకూ ఎక్కడా పొంతన లేదు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనూ 5 శాతం ఈవీఎంలు తనిఖీ చేయాలని ధర్మాసనం ఇచ్చిన ఆదేశానికి ఈసీ వేరే రకమైన భాష్యం చెప్పింది. వినియోగించిన ఈవీఎంలలో ఏ పార్టీకి ఎన్ని వోట్లు లభించాయో చూసి, వీవీ ప్యాట్ స్లిప్‌లు దానికి అనుగుణమైన సంఖ్యలో ఉన్నాయా లేదా అన్నది తేలిస్తే వేరే రకంగా ఉండేది. కానీ ఈసీ చేసిందల్లా ఇతరత్రా గుర్తులతో మళ్లీ నమూనా పోలింగ్ నిర్వహించి ఈవీఎంల డేటాకూ, వీవీప్యాట్ స్లిప్‌ల సంఖ్యకూ మధ్య తేడా లేదని నిరూపిస్తే చాలని భావించింది. అంతేకాదు... ఆ నమూనా పోలింగ్ కోసం ఈవీఎంలలోని డేటాను ఖాళీ చేసింది! ఈవీఎంలు సరిచూడాలని అభ్యర్థులు కోరటం అంటే తమ సమక్షంలో ఈవీఎంలలో ఉన్న సాఫ్ట్‌వేర్‌నూ, హార్డ్‌వేర్‌నూ ఇంజనీర్లు పరిశీలించాలని... వీవీ ప్యాట్ స్లిప్‌ల సంఖ్య ఈవీఎంల డేటాతో సరిపోయిందో లేదో చూడాలని అడగటం. ఈసీ అనుసరించిన ప్రక్రియకూ, అభ్యర్థులు కోరుకునేదానికీ పొంతన ఎక్కడైనా ఉందా? ఈ మాత్రానికే అభ్యర్థులనుంచి ఈవీఎంకు రూ. 40,000 చొప్పున వసూలు చేయటం సిగ్గనిపించ లేదా? చిత్రమేమంటే... ఒక్కో ఈవీఎం తయారీకి ఖర్చయ్యేది కేవలం రూ. 30,000!... గత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి 11 మంది అభ్యర్థులు ఈవీఎంలూ, వీవీప్యాట్ స్లిప్‌ల పరిశీలన కావాలన్నారని, అంతా పూర్తయ్యాక ఎక్కడా తేడా కనబడలేదని ఈసీ తేల్చింది. దేశవ్యాప్తంగా చూస్తే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇటువంటి అభ్యర్థనలే 83 వరకూ రాగా, అంతా సవ్యంగానే ఉన్నదని నిర్ధారణ అయిందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో 45 రోజులలోపు ఈవీఎంల డేటా తొలగించరాదన్న నిబంధనను సైతం ఈసీ ఉల్లంఘించింది. ఒకపక్క ఈవీఎంల పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతుండగా ఇలా చేయటం అనుమానాలను మరింత పెంచుతుందన్న ఇంగితజ్ఞానం దానికి లేకపోయింది. మేమిచ్చిన ఆదేశాలేమిటో, మీరు అనుసరించిన ప్రక్రియేమిటో వివరిస్తూ వచ్చే నెల 3లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఈసీని ఆదేశించటం హర్షించదగ్గది. అసలు 45 రోజుల్లోపే డేటాను ఎందుకు తొలగించాల్సివచ్చిందో కూడా ఈసీనుంచి సంజాయిషీ కోరాలి. ఇక పోలింగ్ శాతంపై ఈసీ విడుదల చేసిన ప్రకటనలు మరింత చిత్రంగా ఉన్నాయి. ఏడు దశల్లో జరిగిన పోలింగ్‌లో 3.2 శాతం నుంచి 6.32 శాతం వరకూ వోట్లు పెరిగినట్టు ఈసీ తేల్చింది. ఈ పెరిగిన వోట్ల శాతం ఆంధ్రప్రదేశ్‌లో 12.54 శాతం, ఒడిశాలో 12.48 శాతం ఉంది. పోలింగ్ ముగిసిన ఏపీలో 68 శాతం వోట్లు పోలయ్యాయని ప్రకటించగా, తుది ప్రకటనలో అది కాస్తా 81 శాతానికి ఎగబాకింది. ఈవీఎంల చార్జింగ్ పెరగటం మరో కథ! ఈ మార్పుల వెనకున్న మంత్రమేమిటో చెప్తే అందరూ విని తరిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎంతో నిష్ఠగా నిర్వహించాల్సిన క్రతువు. ఒక రాజ్యాంగ సంస్థ అయివుండి, నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన ఈసీ అందుకు భిన్నమైన పోకడలను ప్రదర్శించటం దానికి ఎంతమాత్రమూ గౌరవప్రదం కాదు. ఈసీ తీరు గమనించాక చాలామంది మళ్లీ బ్యాలెట్ పత్రాలకు మళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. ఈసీ బాణీ మారకపోతే చివరకు బ్యాలెట్ పత్రం విధానం కోసం జనం ఎలుగెత్తే రోజులు రావటం ఖాయం.

# బీసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

- నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు రెసిడెన్షియల్ కాలేజీలుగా అప్‌గ్రేడ్
- సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టం
- అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) :** బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. **బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్..** పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛార్జెస్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. **దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు..** బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మ-రమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించ డంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బడ్జెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. **బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలి..** వైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

## రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉద్యాన పంటలకు ప్రోత్సాహం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో ఉన్న రైతులు, చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వ్యవసాయ, చేనేత, హస్త కళల శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రైతు వెన్నుముక, వ్యవసాయ ఆధారిత రాష్ట్రం ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ రంగానికి గత రాష్ట్ర బడ్జెట్లో పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశాం, ఆ విధానాన్ని కొనసాగిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను కొనసాగిస్తామని ఆ మేరకు బడ్జెట్లో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించాలని మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల అధికారులను ఆదేశించారు. సాధారణ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో వచ్చే ఆదాయం మూడు రేట్లు ఉంటుంది, ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి పెద్ద సంఖ్యలో ఉంటుందని మంత్రులు వివరించారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం, నిడుమోలు
### మొవ్వ మండలం
### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.57/2025** **తేది.14.02.2025.**

కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, నిడుమోలు గ్రామ పంచాయితీకి 2025-26 సం.నకు కాంట్రాక్టు పద్ధతిపై రోజు వారీ వేతనంపై కాంట్రాక్టు లేబర్లుగా పని చేయుటకు ది. 21-02-2025వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం గం.12.00 నుండి గం.01.00 వరకు పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ, లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ ఈ దిగువ తెలిపిన పనులకు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు అప్పటికి హాజరు అయిన టెండరుదారుల సమక్షంలో మధ్యాహ్నం గం.01.30ని.లకు సదరు టెండర్లు తెరువబడును. సదరు టెండర్ల ప్రక్రియ నందు ఇతర వివరముల కొరకు వారు గ్రామ పంచాయతీ కార్యాలయ పనివేళలలో సంప్రదించవలసినదిగా కోరడమైనది.

| వ.నెం | పని వివరములు | టెండరు కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | వీధి దీపాల మరమ్మత్తులు చేయదగిన ఇతర పనులు - 1 వ్యక్తి | 1.04.2025 నుండి 31.03.2026 | రూ.1000/- |
| 2) | మంచినీటి సరఫరా, లీకుల మరమత్తులు చేయదగిన ఇతర పనులు - 2 వ్యక్తులు | 1.04.2025 నుండి 31.03.2026 | రూ.1000/- |
| 3) | పారిశుధ్య పనులు మరియు చేయదగిన ఇతర పనులు- 4 వ్యక్తులు | 1.04.2025 నుండి 31.03.2026 | రూ.1000/- |

**పి.ఎస్.నోట్ :-**
1. సదరు పనులు నిర్వహణకు పూర్వ అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. సదరు పనులకు పేమెంట్ గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి ఇవ్వబడును.
3. సదరు టెండర్లు విషయములో పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు.
4. ఇతర ఏ విషయములనందైనను గ్రామ పంచాయతీ, నిడుమోలు వారిదే తుది నిర్ణయము.
5. సదరు పనులలో జరుగు ప్రమాదములకు, పనులు చేయువారే పూర్తి బాధ్యత వహించవలెను.

**సం/- శ్రీమతి కొమరగిరి అంజలి**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ, నిడుమోలు**

**సం/- ఎం.ఎన్.ఎస్.మూర్తి (FAC)**
**పంచాయతీ కార్యదర్శి, గ్రేడ్-1**
**గ్రామ పంచాయితీ, నిడుమోలు**


# పవన్ గాలి మళ్లిందా?

**ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెరలేపిన కొత్త డ్రామా..? ఆసక్తికరంగా ఉంది. దక్షిణాదిలోని పుణ్యక్షేత్రాల సందర్శన పేరుతో ఆయన చేస్తున్న యాత్ర భక్తితో చేస్తున్నదా ..? లేక రాజకీయ ఉద్దేశాలతోనా అన్న చర్చ జోరుగా నడుస్తోంది. భారతీయ జనతా పార్టీ రాజకీయ వ్యూహంలో భాగంగా పవన్ యాత్ర సాగుతోందా.. ? లేక చంద్రబాబు ముందు తన ప్రాధాన్యతను సరూపించుకునేందుకు ఆయన చేస్తున్నారా...? అని కూడా విశ్లేషణలు సాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా తెలియకుండా పవన్ ఈ యాత్ర చేపట్టడం... ఆయన ఫోన్లకూ స్పందించకపోవడం కచ్చితంగా గమనించదగ్గ అంశాలే.**



**అమరావతి,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) :** పవన్ బాబుల మధ్య భేటీ జరిగి ఇరవై రోజులవుతోందంటే పరిస్థితి ఏమిటన్నది ఇట్టే అర్థమైపోతుంది. తనకు ఎదురైన అవమానాన్ని, అసమ్మతిని వ్యక్తం చేసేందుకే పవన్ మౌనవ్రతం చేపట్టారా..? అన్న అభిప్రాయమూ కొందరు వ్యక్తం చేస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో పవన్ తాను, చంద్రబాబు సమానమే అన్న చందంగా ప్రవర్తించడం టీడీపీకి నచ్చలేదు. ఎల్లో మీడియాలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కథనాలు రావడం ఇందుకు నిదర్శనం. అదే సమయంలో పవన్ ఆయా సందర్భాల్లో చంద్రబాబును ఆకాశానికి ఎత్తేయడం కూడా జనసేనకు అంతగా రుచించ లేదు. పవన్ కళ్యాణ్ మరీ అంతగా అణిగిమణిగి ఉండాల్సిన అవసరం లేదన్నది జనసేన కార్యకర్తల అభిప్రాయంగా ఉంది. అంతేకాకుండా.. లోకేష్‌ను ఉప ముఖ్యమంత్రిని చేయాలన్న ఉద్దేశం టీడీపీ నుంచి వ్యక్తం కావడం... దాంతో తమ నేతకు ప్రాధాన్యం తగ్గిపోతుందని, భవిష్యత్తులో లోకేషే ముఖ్యమంత్రి అయితే పవన్ ఎన్నటికీ ఆ స్థానానికి ఎదగలేడని వీరు ఆందోళన చెందారు. ఈ విషయంలో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య సోషల్ మీడియా యుద్ధమూ సాగింది. పవన్ అన్న అయిన నాగబాబును మంత్రిని చేయబోతున్నట్లు ప్రకటించి నెలలు గడుస్తున్నా, ఇంతవరకు దాని గురించి చంద్రబాబు మాట్లాడుతున్నట్లు లేరు. ఇది కూడా మిస్టరీగానే ఉంది. అయితే... తిరుమల లడ్డూ విషయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇద్దరూ అపచారానికి పాల్పడ్డారనడంలో సందేహం లేదు. లడ్డూ ప్రసాదం తయారీలో జంతుకొవ్వు కలిసిందన్న చంద్రబాబు మాటను పవన్ గుడ్డిగా నమ్మి అదే అబద్ధాన్ని చెప్పడం ద్వారా తప్పులో కాలేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో తొక్కిసలాట జరిగిన సందర్భంలోనూ టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, మంత్రి లోకేష్‌లు అసలు పవన్ కళ్యాణ్ ఎవరన్నట్టుగా వ్యవహరించారు. తొక్కిసలాటకు బాధ్యత వహించి టీటీడీ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్న పవన్ డిమాండ్‌ను తోసిపుచ్చడంతో పవన్ పరువు పోయినట్లయింది. ఆ తర్వాత చంద్రబాబు మంత్రులకు ప్రకటించిన ర్యాంకుల్లో పవన్‌కు పదో స్థానం దక్కడం పుండు మీద కారం చల్లినట్టు అయ్యింది. ఫైళ్ల పరిష్కారంలో వెనుకబడ్డ ప్రాతిపదికన ర్యాంకు లిచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే పవన్ అప్పటికే మంత్రివర్గ సమావేశానికి గైర్హాజరైన విషయం అందరి దృష్టిని ఆకర్షించింది. పవన్ నిజంగానే ఏదైనా అనారోగ్యంతో బాధపడుతున్నారేమోలే, అందుకే రాలేదేమోలే అని పలువురు అనుకున్నారు. కానీ చంద్రబాబు కీలకంగా పరిగణించిన ప్రభుత్వ కార్యదర్శుల, మంత్రుల సమావేశానికి కూడా పవన్ రాకపోవడంతో వీరిద్దరి మధ్య ఏదో గొడవ జరుగుతోందన్న చర్చ మొదలైంది. ఆ సమావేశంలోనే చంద్రబాబు, డిప్యూటీ సీఎం గురించి మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆరా తీయగా నడుంనొప్పి వల్ల రాలేకపోయారన్న సమాధానం వచ్చింది. తాను ఫోన్ చేసినా పవన్ అందుబాటులోకి రాలేదని చంద్రబాబు అనడం, ప్రముఖ పత్రిక "ఈనాడు" లోనే రావడం సంచలనమైంది. టీడీపీ వర్గాలే ఈ సమాచారాన్ని ఎల్లో మీడియాలో వచ్చేలా చేశారా అన్న సందేహమూ వస్తుంది. అంటే పవన్ కళ్యాణ్ సీఎంతో పద్ధతిగా వ్యవహరించలేదన్న సంగతి ప్రజలకు చెప్పాలని అనుకుని ఉండవచ్చు. దానివల్ల భవిష్యత్తులో పవన్ ఏదైనా అనూహ్య నిర్ణయం తీసుకున్నా, తప్పు ఆయన వైపే ఉండేలా చేయడం లక్ష్యంగా కనిపిస్తుంది. ఇందుకు తగ్గట్లే చంద్రబాబు కార్యదర్శుల సమావేశంలో ఫైళ్ల అంశాన్ని ప్రస్తావించి, ఫైళ్ల పరిష్కారానికి ఆరు నెలలు, ఏడాదా అని ప్రశ్నించారు. నిజానికి ఫైళ్లు కేవలం కార్యదర్శులు మాత్రమే క్లియర్ చేస్తే సరిపోదని, మంత్రులు, సీఎం కూడా ఆమోదించాలని చంద్రబాబుకు తెలియంది కాదు. పవన్‌ను ఇరుకున పెట్టడానికి మాత్రమే ఈ సంగతిని ప్రస్తావించారు. గత నెల రోజులుగా పవన్ కళ్యాణ్ పేషీలో వందల కొద్ది ఫైళ్లు పేరుకుపోయాయని చెబుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఫైళ్లు ఎప్పుడూ పెద్ద సంఖ్యలోనే ఉంటాయి. విచిత్రం ఏమిటంటే సొంత శాఖలో ఫెయిల్ అయిన పవన్ కళ్యాణ్ ఇతర శాఖలలో జోక్యం చేసుకోవడాన్ని టీడీపీ తెలివిగా వాడుకుంది. దీనిని టీడీపీ ఎక్స్ పోజ్ చేసిందని చెప్పాలి. జనసేన కు చెందిన ఇద్దరు మంత్రులు నాదెండ్ల మనోహర్‌కు, కందుల దుర్గేష్‌కు మంచి ర్యాంకులు ఇచ్చి, పవన్ కళ్యాణ్‌ను పదో ర్యాంకుకు పడవేయడం ద్వారా టీడీపీ ఇవ్వాల్సిన సందేశం ఇచ్చేసినట్లయింది. అంతకు ముందు హెూం శాఖ, టూరిజం, సివిల్ సప్లయిస్ మొదలైన శాఖలలో వేలు పెట్టిన పవన్ వల్ల ప్రభుత్వానికి ఇబ్బంది వచ్చింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఫెయిల్ అయిన విషయాన్ని, "సీజ్ ద షిప్" ఘటనలో ప్రభుత్వ అసమ-ర్థతను టీటీడీ యాజమాన్యం చేతకానీ తనాన్ని ఆయన తనకు తెలియకుండానే బయట పెట్టేశారు. మరో వైపు మంత్రి లోకేష్ అన్ని శాఖలపై పెత్తనం చేస్తూ డిఫ్యాక్టో సీఎంగా ఉన్నారన్న భావన ఉంది. ఇది కూడా పవన్ కు నచ్చడం లేదు. తన పేషీలో అధికారులను కూడా లోకేష్ నియమించారని ఆయన ఆగ్రహం చెందినట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం పోలీసు శాఖ మొత్తం లోకేష్ చెప్పినట్లే వింటోందన్న భావన ఏపీ అంతటా ఉంది. ఆ విషయాన్ని నేరుగా ప్రస్తావించకుండా పిఠాపురంలో పోలీసుల పనితీరును, గంజాయి వంటి మాదకద్రవ్యాలు యథేచ్ఛగా సరఫరా అవుతున్నాయని పవన్ తప్పుపట్టారు. లోకేష్ రెడ్ బుక్ వ్యవహారం కూడా ఏపీలో గందరగోళం సృష్టిస్తోంది. లోకేష్ శైలిపై పవన్ అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం కూడా జరిగింది. ఇవన్నీ ఒక ఎత్తయితే చంద్రబాబుతో కలిసి ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు, ఎన్నికల ప్రణాళికపై నోరు విప్పలేని పరిస్థితి పవన్‌కు ఏర్పడింది. అసలు ప్రభుత్వంలో ఏమి జరుగుతుందో తెలియని అయోమయంలో పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్ కు ఏమి చేయాలో తోచక ఈ తీర్థయాత్ర పెట్టుకుని

- 8లో


**IN THE COURT OF THE II ADDL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
IP.No : 71/2024
Between :
**Jonnalagadda Tulasinadh**
----Petitioner
And
**Gopala krishna Lubricants**
Rep by it pro: Veeram Reddy Venkateswara Reddy & 2 others
---- Respondents
R1 : GopalaKrishna Lobricants
Rep:- By its Proprietor Veeram Reddy Venkateswara Reddy S/o Bali Reddy D/o Flat No.54F IDA, Kondapalli, Vijayawada - 521228.
R2 : Veeram Reddy Venkateswara Reddy S/o Bali Reddy C/o D.No.61-3/3-2, Flat No.2, 3rd Floor, Nadakuditi vari Street, Balaji Nagar, Krishnalanka, Vijayawada.

పై నెంబర్లు అయిన అడ్రసు గల Respondents No.1&2 అయిన వారికి నోటీసు నిమిత్తము ది.06-03-2025వ తేదిన వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబరులోని Respondents No.1&2 ది.6-03-2025న ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకోనగలరు లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడును. యిందు మూలముగా తెలియజేయుటమైనది.

**శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము**
**వాయిదా తేది : 06-03-2025**

Sd/-
**Mathi Syam,** M.Com., LLB
Advocate
#30-9-7, AB Homes, FF2, Namburi Vari Street, Durga Agraharam, Vijayawada
Cell No. 9297051666

# రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన నేత సుష్మా స్వరాజ్!!

● ప్రజా సేవ పట్ల అచంచలమైన నిబద్ధత స్వరాజ్ సొంతం ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి



పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)భారతదేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన అసాధారణ మహిళ నేత సుష్మా స్వరాజ్ అని కొనియాడారు రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు శుక్రవారం కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రజా సేవ పట్ల అచంచలమైన నిబద్ధత సుష్మా స్వరాజ్ సొంతం అని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ధైర్యశాలి, వీరవనిత అని కొనియాడారు. సుష్మా స్వరాజ్ అద్భుతమైన న్యాయవాదిగా, నైపుణ్యం కలిగిన రాజకీయ నాయకురాలిగా దేశ, విదేశాలలో ప్రసిద్ధిగాంచారని అన్నారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని తెలిపారు.

# నూతనంగా ముకుంద జువెలరీ ప్రారంభోత్సవం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంటా సిద్దిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ( జాతర) బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ...శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తాండ లో మొబైల్ ఉమెన్స్ కాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఉచిత శిబిరం



దుండిగల్ ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ లో శుక్రవారం గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్, ఎఐజి హాస్పిటల్ వారిచే ఉచ్చిత రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. కోట్లరూపాయలు విలువ చేసే టెక్నాలజీ తో మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు అవగాహనా కల్పించి సమస్యలు ఉంటే అందుకు అయ్యో ఖర్చులు భరించడం చాలా గొప్ప నిర్ణయం అని గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్ వారిని కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలిపారు స్థానిక మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి వారి బృందము పాల్గొని గ్రామములో తిరిగి అవగాహనా కల్పించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఆరు నెలల్లో ఒకసారి ఈ పరీక్షలు చేయించుకుని శిబిరానికి వచ్చిన మహిళలకు ఉద్దేశించి అవగాహన పరిచారు. మేడ్చల్ జిల్లా పరిధిలోనీ ప్రతి వార్డు గ్రామములొ గ్రానుల్స్ ఇండియా కంపెనీ తరుపున పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని అందుకు అందరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ చిగురుపాటి బ్రిందాము స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల ప్రాణాలు నిలుస్తున్నాయి- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

**రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ.సి.చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే..**





కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్ నాగలక్ష్మి, మాస్టర్ ఎండి ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ .సి. చెక్కులను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కె. జగన్ తో కలిసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సి.ఎం.ఆర్. ఎఫ్ .సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించి ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వేణు యాదవ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లెం వేసేది బిజెపినే!!

● ఎన్నికల హామీలు అసంపూర్తిగా ● ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం ● బిజెపి జాతీయ నాయకులు అల్జాపురం శ్రీనివాస్



పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లెం వేసేది బిజెపినే అని కడాకండిగా తేల్చి చెప్పారు బిజెపి జాతీయ నాయకులు అల్జాపురం శ్రీనివాస్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైన దుమ్మెత్తి పోశారు. ఎన్నికల హామీలు అసంపూర్తిగా ఉన్నాయని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి బిజెపి కార్యకర్త పూనుకోవాలని ప్రజల మద్దతు సైతం అందుకు లభిస్తున్నదని తెలిపారు. విదేశీ నిధులు తీసుకు వస్తున్నట్లు మీడియా సమావేశాలలో చెబుతున్నారే తప్ప ఆ ప్రాజెక్టు యొక్క డిపిఆర్ లను ప్రజలకు చూపించడం లేదని ఆక్రోషం వెళ్లగక్కారు. మీడియా సమావేశంలో హనుమంతు గౌడ్, భూమయ్య, సుభాష్, మహేష్, రాకేష్, ప్రవీణ్, అపర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఉసురు తప్పక తాకుద్ది!!

● అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలి ● 42% రిజర్వేషన్ విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో అమలు చేయాలి ● బ్యాంకు లోన్లు, సబ్సిడీ, ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలి ● రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 14 (వార్తాప్రభ ప్రతినిధి)బీసీల ఉసురు తప్పక తాకుద్ది అని కాంగ్రెస్ ప్రభుత్వానికి శాపనార్థాలు పెట్టారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలో బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ.... బీసీ కులాలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్ విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో అమలు చేయాలి అని, వారికోసం ప్రత్యేకమైన బ్యాంకు లోన్లు, సబ్సిడీ, ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. తప్పుల తడకగా బీసీ కులగణన లెక్కలు చెబుతున్నారు అని ఆరోపించారు. సమావేశంలో పలువురు బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలామ్ కళాశాలకు నాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్

**హర్షం వ్యక్తం చేసిన చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)సుజాతనగర్: బెంగుళూరు లోని నాక్ కేంద్ర కార్యాలయం వారు గురువారం నాడు విడుదల చేసిన ఫలితలా లో సుజాతనగర్ మండలం లోని వేపలగడ్డ నందు అబ్దుల్ కలామ్ ఇంజనీరింగ్ కళాశాలకు నాక్ బి ప్లస్ ప్లస్ గుర్తింపు సాధించిందని కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం నాక్ బృందం కళాశాలను పర్యటించి కళాశాల నందు వసతులు నాణ్యత ప్రమాణాలు సాధించిన ప్రగతి, అధ్యాపకులు విద్యార్థులు సాధించిన ప్రగతి తదితర అంశాలను పరిశీలించి కళాశాలకు నాక్ బృందం నాలుగు పాయింట్లు గాను 2.92 సిజిపిఏ తో బిం గ్రేడ్ 5 సంవత్సరాల కాలానికి చెల్లుబాటు అయ్యేలా గుర్తింపును ఇచ్చారన్నారు. కళాశాల నందు రానున్న రోజుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నాక్ గుర్తింపు వచ్చేందుకు కృషి చేసిన సిబ్బందిని, విద్యార్థిని,విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దయాకర్,నాక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,రమేష్, శ్రీకాంత్, సైదయ్య,బాబురావు,లక్పతి, చిరంజీవి, హెచ్ఓడీలు మునీర్, కృష్ణమోహన్,రవికిరణ్,వినోద్అయూబ్,అంబిక, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సాయి ఎక్సలెంట్ స్కూల్ లో డార్విన్ పరిణామ క్రమంపై అవగాహన సదస్సు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) జూలూరుపాడు,జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జూలూరుపాడు లోని సాయి ఎక్సలెంట్ స్కూల్ లో డార్విన్ పరిణామ క్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు జన విజ్ఞాన వేదిక బాధ్యులకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లాయర్ మక్కడ మాట్లాడుతూ పిల్లల లో మూఢనమ్మకలుతొలగిపోయే బావి భారత పౌరుల గా నేటి తరానికి బంగారు భవిష్యత్తు ఏర్పడెలా చెయ్యాలని ఆయన అన్నారు పాఠశాల ప్రిన్సిపల్ అరెబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థులను చైతన్య వంతులుగా తీర్చిదిద్దే విధంగా మంచి విద్య నీ అందిస్తూ బట్టి పట్టి చదివే విధానం ను పిల్లల లో తొలగించి లెసన్స్ పై అవగాహన వచ్చేవిధంగా యోగ కార్యక్రమాలు మరియు ఆటలు పాటలు కో సర్క్యులర్ కార్యక్రమాలు పాఠశాల లో నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి లో మానసిక ఉల్లాసం పెంచేలా చెయ్యడమే మ కర్తవ్యం గా భావిస్తామని అన్నారు నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని అనేది మా సాయి ఎక్సలెంట్ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తన చుట్టూ ఉన్న వాతావరణ జీవన శైలిని మార్చుకునేవిధంగా తయ్యారు చేస్తాము అని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ద్వారా వివరించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యురాలు ఏ .కస్తూరి , జె .వి .వి . జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం .మోహన్ రావు జె .వి .వి . జిల్లా శాఖ సెక్రెటరీ సి హెచ్.తిరుమల పాలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## " శ్రీ వారహి టైలర్స్ షాప్ " ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్ ...



నిజాంపేట్ ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ లో తాతాజీ , సాయి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన " శ్రీ వారహి టైలర్స్ షాప్ " ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.అనంతరం శ్రీ వారహి టైలర్స్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించారు.

## వాణి నగర్ వినాయక టెంపుల్ ఆలయానికి అభివృద్ధి కమిటీ





మల్కాజిగిరి ఫిబ్రవరి 14 (వార్తాప్రభ): తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వుల ఆదేశాల మేరకు వాణి నగర్ వినాయక దేవాలయం అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ను బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె మోహన్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకన్న సమక్షంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సిరిగిరి రాజు నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా పివీ సత్యనారాయణ, లక్ష్మీ వీరభద్రరావు, బలరాం, జన్నయ్య పెంటయ్య, చంద్ర శేఖర్, భాద్యతలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిఎన్వి సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీడి సంపత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, వైనాల ప్రవీణ్,రామచందర్,బాబు,కన్నె మల్ల నాగరాజు, పరమేశ్, శారదా, సత్యనారయణ,సనది శంకర్,ఫరీద్,శంకర్, ఇస్తారి, యాదగిరి, కుమార్,బాలరాజు యాదవ్,కుట్టి శ్రీను, కన్నా, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జీవనానికి అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

● కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ లో రూ. 17.00 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి అర్ధరాత్రి ఆకస్మికంగా వెళ్లి స్వయంగా పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ విలేజ్ లో . 17.00 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి అర్ధరాత్రి ఆకస్మికంగా వెళ్లి అక్కడే ఉండి స్వయంగా సిసి రోడ్డు నిర్మాణ నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగినది అని, మియాపూర్ విలేజ్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన,చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని,పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని,కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ దుర్గాప్రసాద్,ఏఈ సంతోష్,వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్స్థానిక నాయకులు మహేందర్ ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్, చిరంజీవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పవన్ యాత్రలకు.. ఎమ్మెల్సీ ఎన్నికలకు లింక్..!

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ప్రస్తుతం దక్షిణభారత యాత్ర చేస్తున్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు దేవాలయాలను ఆయన సందర్శించి.. ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అయితే.. ఈ హఠాత్పరిణామాలకు.. రాష్ట్రం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు మధ్య ఏమైనా సంబం ధం ఉందా? అనేది ప్రధాన చర్చ. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వ్యవహారం దుమ్ము రేపుతోంది. వాస్తవానికి పవన్ కల్యాణ్.. ధర్మ పరిరక్షణ దీక్ష చేయడం.. తిరుమల యాత్ర చేయడం తెలిసిందే. అయితే.. గతంలో చేసిన వాటికి కొన్ని కారణాలు ఉన్నాయి. తిరుమల లడ్డూ అపవిత్రం అయిందని ఆరోపణలు వెల్లువెత్తినప్పుడు పవన్ ఈ తరహా దీక్ష, యాత్రచేశారు. కానీ, ఇప్పుడు అనూహ్యంగా ఆయన దక్షిణ భారత యాత్రను చేస్తున్నారు. దీంతోనే ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికలకు పవన్ యాత్రకు మధ్య లింకు పెట్టి కథనాలు ,చర్చలు కూడా సాగుతున్నాయి. విషయంలోకి వెళ్తే.. గత కొన్నాళ్లుగా పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. అదేసమయంలో రాజకీయంగా ఇబ్బందులు లేకపోయినా.. పార్టీ పరంగా ఆయన కొంత ఇబ్బంది పడు తున్నారు. అనుకున్న విధంగా పార్టీ దూకుడు ప్రదర్శించలేకపోవడం ప్రధాన కారణం. దీనికి తోడు.. నా యకులు కొందరు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు, పనులతోనూ పార్టీ ఇబ్బంది పడుతోంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ యాత్రలు చేయడం కూడా ఆసక్తిగా మారింది. ధర్మ పరిరక్షణ పేరుతో చేసిన దీక్షలు, యాత్రలతో పోల్చితే.. ప్రస్తుతం జరుగుతున్నది సుదీర్ఘయాత్ర.మరో రెండు రోజుల పాటు పవన్ కల్యాణ్ తమిళనాడులోని గుడులను చుట్టేయనున్నారు. దీంతో పార్టీ కార్యక్రమాలు, తన ఆరోగ్యానికి సంబంధించే ఇలా చేస్తున్నారని.. పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ, ఎమ్మెల్సీ ఎన్నికల కోసమే పవన్ ఇలా హిందూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని పరిశీ లకులు చెబుతున్నారు. అయితే.. దీనిలో పస ఎంత ఉందన్నది ప్రశ్నార్థకం. ఎందుకంటే.. కూటమి పార్టీల తరఫునే ఇద్దరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా పోటీ చేస్తున్నా.. వారిద్దరూ టీడీపీ నాయకులే. సో.. వారి కోసం పవన్ ఇంత చేస్తారా? అనేది సందేహం. ఏదేమైనా పవన్ దక్షిణాది యాత్ర మాత్రం సోషల్ మీడియాలోఅనేక చర్చలకు దారి తీస్తుండడం గమనార్హం.

## దూబగుంట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీల్లు దగ్ధం





**పామూరు ఫిబ్రవరి 14 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని దూబగుంట గ్రామంలో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రాగి పోలయ్యకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లోనే అన్ని వస్తువులు అగ్నికి ఆహుతి అయినాయి. కట్టుబట్టలతో బాధిత కుటుంబం నిరాశ్రయులైనారు. సమాచారం అందుకున్న వీఆర్వో కే వెంకటస్వామి వివరాలు సేకరించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ టిడిపి అధ్యక్షుడు దైండే శంకర్, నాయకులు ఉడుముల ప్రభాకర్ రెడ్డి కోరారు.

## పెట్రోల్ బంకులో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఇబ్రహీంపట్నంలోని ఇండేన్ ఆయిల్ పెట్రోల్ బంకును విజయవాడ రెవెన్యూ డివిజన్ అధికారి చైతన్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయిల్ నాణ్యత, రీడింగ్, రికార్డును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బంకు యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. అనంతరం కొండపల్లి పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలను పరిశ్రమ యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, ఆర్ఐ వరప్రసాద్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## త్యాగమూర్తులు సైనికులు



త్యాగానికి చిహ్నాలు
గర్జించే సింహాలు
ప్రాణాలు బలి చేసే
సరిహద్దు సైనికులు
కన్నవారిని విడిచి
దేశ సరిహద్దుల్లో
ఉదయించే సూర్యులు
బాధ్యత గల యోధులు
ఉన్న ఊరును వదిలి
ఉప్పెనలాగ కదిలి
డేగ కళ్ళతో వారు
నిఘా నేత్రం వారు
సార్ధకనామధేయులుజి
భరతమాత వారసులు
వారే! వారే! జవానులు
గౌరవానికర్హులుజి

**గద్వాల సోమన్న**

,9966414580

# ప్రజల ఆరోగ్యమే ఎన్డీయే కూటమి లక్ష్యం

**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని ప్రజలందరీ సంక్షేమం,అభివృద్ధితో పాటు ఆరోగ్య సంరక్షణ కూడా ఎన్డీయే కూటమి లక్ష్యమని..ఆ విధంగానే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. నలుగురు లబ్ధిదారులకు అందజేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 4 గురికి రూ.4,71,894 లు మంజూరయ్యాయి. ఈ లబ్ధిదారుల్లో తిరువూరు నుంచి 3గురు, విజయవాడ వెస్ట్ నుంచి ఒకరు వున్నారు. యాక్సిడెంట్ కారణంగా బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్న సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2,72,174 లు చెక్కును తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు మండలం గొల్లమందల గ్రామానికి చెందిన బోజెడ్ల ఉషారాణికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2,72,174 ల చెక్కును ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. అలాగే తిరువూరు పట్టణంలో బెస్తాబజార్ కి చెందిన మునుకుంట్ల శ్రీనుకి సీఎంఆర్ఎఫ్ కింద రూ.1,43,502లు, గంపలగూడెం మండలం దుందర్లపాడు గ్రామానికి చెందిన కలసాని లక్ష్మికి సీఎంఆర్ఎఫ్ కింద రూ 26,218లు మంజూరైయ్యాయి. తిరుపూరు నుంచి చెక్కులు అందుకోవటానికి రాలేకపోయిన మునుకుంట్ల శ్రీను, కలసాని లక్ష్మికి వారి చెక్కులను తిరువూరు నాయకులు అందజేసి లబ్ధిదారులకు అందజేయాల్సిందిగా ఎంపి కేశినేని శివనాథ్ ఆదేశించారువిజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు క్వారీ ప్రాంతానికి చెందిన షేక్ సోహైల్ కి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.30,000 చెక్కును ఆమె కుమారుడు షేక్ షాబాషి అందుకున్నారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చెక్కులతోపాటు సీఎం చంద్రబాబు పంపించిన సందేశ పత్రాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, గంపల గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రెగళ్ల వీరారెడ్డి, గంపలగూడెం మండలం తెలుగు యువత అధ్యక్షుడు మానుకొండ రామకృష్ణ (ఎమ్ ఆర్ కె) , తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ షేక్ హుస్సేన్, టిడిపి నాయకులు కామా దేవరాజు, సంకె విశ్వనాథం పాల్గొన్నారు.

# ఆలపాటి విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

**తెదేపా నాయకులు పిలుపు**

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి తరఫున బరిలోకి దిగిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొనకళ్ళ బుల్లయ్య, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ లు పిలుపునిచ్చారు.ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం కూటమినేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ పట్టభద్రులైన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన విజయం కంటే మరింత విజయాన్ని అందించడం కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతికి అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతుగా నిలవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో దాదాపుగా పదివేల గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయని కూటమి నేతలు అందరూ అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి ఓటు వేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు.టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్మెస్



బేగ్ మాట్లాడుతూ ఓటర్లను కలిసి ఎనిమిది నెలల కూటమిపాలనలోని ప్రభుత్వ పనితీరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించి పట్టభద్రులు ఓట్లు వేసేలా సమిష్టిగా కృషి చేస్తామన్నారు.సమావేశంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకుడు వేణు మాధవ్,బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ డివిజన్ల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ బాన్ అవగాహన కొరకు వి యం సి లో ప్రత్యేక స్టాల్

**ప్రతి సర్కిల్ పరిధిలో స్టాల్స్ తో అవగాహన పెంచండి**





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులు, దాని ప్రత్యామ్నాయంగా పర్యావరణ హితమైన వస్తువులు చూపించే ప్రత్యేక స్టాల్ ను సందర్శించారు.పర్యావరణహితమైన వస్తువులే వాడాలని, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజలకు, వినియోగదారులకు, అమ్మేవారికి, అవగాహన కల్పించే విధంగా ప్రతి సర్కిల్లో స్టాల్ను ఏర్పాటు చేయాలని ఒకసారి వాడే పడేసే ప్రతి ప్లాస్టిక్ వస్తువుకి ప్రత్యామ్నాయలు చూపిస్తూ సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . ప్లాస్టిక్ కవర్లను కొలిచే స్క్రూ గేజ్ తో ప్లాస్టిక్ కవర్లను స్వయంగా తానే కొలిచి చూశారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ను స్క్రూ గేజ్ తో కొలిచి చూశారు. 120 మైక్రోన్ల కంటే తక్కువగా ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవకుండా పర్యావరణానికి హాని కల్పించేవని, ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని ప్రైవేటీకరించి కార్మిక ద్రోహానికి పాల్పడవద్దు.

**ఎన్నికల హామీలను విస్మరించవద్దు.**



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు, కార్మిక, కర్షకులకు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం తిరగకుండానే అన్ని వర్గాలకు నష్టం కలిగించేలా తీసుకుంటున్న నిర్ణయాలను విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం విమర్శించారు. శుక్రవారం ఉదయం 31వ డివిజన్ సానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో వారు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.20 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆప్కాస్ సంస్థ ద్వారా పనిచేస్తూ ఉంటే వారికి 1 శాతం మార్జిన్ ప్రభుత్వ రంగ ఆప్కాస్ సంస్థ కి చెల్లిస్తున్నారని అన్నారు. ఆప్కాస్ ను రద్దుచేసి 4 శాతం మార్జిన్ ప్రయివేటు కాంట్రాక్టర్లకు చెల్లించాలని తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించారు. సక్రమంగా నడుస్తున్న వ్యవస్థను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి దోచి పెట్టాలని ఆలోచన దుర్మార్గమని అన్నారు. ప్రైవేటు వ్యక్తులు సకాలంలో జీతాలు చెల్లించలేరని, ఈ ఎస్ ఐ., పి ఎఫ్ లు కూడా సకాలంలో చెల్లించారని అన్నారు. గతంలోని కాంట్రాక్టర్లు 100 కోట్ల వరకు పిఎఫ్ డబ్బులు ఎగ కొట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈఎస్ఐ కూడా సకాలంలో చెల్లించక అనారోగ్యంతో మృత్యువాత చెందిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**కనిగిరి ఫిబ్రవరి 14 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూల్ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 30 లక్షల నిధులతో టెండర్లను ఆహ్వానించారు. గత ఎన్నికలలో మోడల్ స్కూల్ రహదారిని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అస్తవ్యస్తంగా ఉన్నా మోడల్ స్కూల్ రహదారిని పరిశీలించి ఎన్నికలలో గెలిచిన వెంటనే రోడ్డు నిర్మిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం అదేవిధంగా శంఖవరం రోడ్డు గ్రానైట్ లారీల వల్ల దెబ్బ తినడంతో వాహనదారుల ఇబ్బందులు తెలుసుకొని రోడ్డు నిర్మాస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్లకు నిధులు సాధించి టెండర్లను ఆహ్వానించారని కనిగిరి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, అనునిత్యం ప్రజలతో మమేకమవుతూ, ప్రజాసేవే లక్ష్యంగా చేసుకుని, అభివృద్ధే ధ్యేయంగా భావిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని కనిగిరి నియోజకవర్గం ప్రజలు అభినందిస్తున్నారు.

## ఎస్ డబ్ల్యూ పిసి లను పరిశీలించిన ఎంపీడీవో



**అనుమసముద్రంపేట ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** ఏఎస్పేట మండలంలోని పలు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఎంపీడీవో ప్రసన్న కుమార్ పరిశీలించారు. శనివారం జరగనున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పంచాయతీలలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు ఈ మేరకు మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఎస్ డబ్ల్యూ పిసి పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దామోదరం సంజీవయ్య కి ఘన నివాళులు





**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతిరత్నం దామోదరం సంజీవయ్య గారి జయంతి సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద కమిషనర్ ధ్యానచంద్ర, దామోదరం సంజీవయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య, 1960 నుండి 1962 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, ఆయన పాలనలో 1961 లో నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం శంకుస్థాపన జరిగిందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ, విద్య, ఆరోగ్యం, నీటి సరఫరా వంటి కీలక రంగాలలో ప్రవేశపెట్టిన సంస్కరణలు అభినందనీయమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, వియంసి సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ నూతన అధ్యక్షుల ఆత్మీయ అభినందన సభలో మంత్రి

**ధర్మవరం:ఫిబ్రవరి 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం పట్టణం మార్కెట్ యార్డు వద్ద శుక్రవారం బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు, మండల అధ్యక్షుల ఆత్మీయ అభినందన సభలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రజల్లో మార్పు తీసుకురావాలి ప్రజలకు జీవన ప్రణాళికలు పెంచాలని బీజేపీ అనేక పథకాలు తీసుకువచ్చిందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళ్లజోళ్ల పంపిణీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న... మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి**



**కీసర, నాగారం, ఫిబ్రవరి,14: (వార్తా ప్రభ)**మేడ్చెల్ జిల్లా కీసర మండలం, నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జ్యూబ్లిహిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు, కళ్లు పరీక్షించి అవసరమైన విద్యార్థులకు కళ్లజోళ్లను అందచేశారు. రోటరీ క్లబ్ నాయకులు రాజగోపాల్ మాట్లాడుతూ చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని, మంచిని పది మందిలో తెలుపాలనీ ఏదైనా పొరపాటు జరిగితే ఆ వ్యక్తికే చెప్పాలని వివరించారు. రాజకృష్ణ, అరుణ్ మాట్లాడుతూ మీ భవిష్యత్ సంపాదనలో కొంతైనా సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత పేద పిల్లలు వుంటారు కాబట్టి వారికి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే చుట్టు పక్కల ఉన్న రాంపల్లి, జవహర్ నగర్, దమ్మాయిగూడ లాంటి పాఠశాలలో కూడా సేవలు అందించాలని లయన్స్ క్లబ్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోరుకునే ఉపాధ్యాయులు నాగారం పాఠశాల కి రావడం విద్యార్థులకు, ఈ ప్రాంతానికి అదృష్టం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి.సి.రాములు మరియు ఉపాధ్యాయులు అరవింద్ కుమార్, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జ్ ఉపాధ్యాయులు గోపాల్ శ్రీదేవి, పాండు రంగారెడ్డి, అజీజ్ అహ్మద్, రఘు, వందన,వరమ్మ, నాయక్, సరిత, పద్మ, సుమతి, కమల, గాయత్రి సంజయ్ రాణి, రమా సత్యశ్రీ ఏ.సంధ్యారాణి, బి. సంధ్యారాణి,వాలంటీర్స్ స్వప్న, శ్రీ విద్య, అల్కా తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నేత గాంధీకి త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

**- కారుపైకి అకస్మాత్తుగా దూసుకొచ్చిన బూడిద ట్యాంకర్**
**- ఎన్టీటీపీఎస్ ఎస్పీఎఫ్ సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానంపై గాంధీ ఆగ్రహం**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (వార్తా ప్రభ ప్రతినిధి):**– జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీకి గురువారం రాత్రి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. సేకరించిన సమాచారం ప్రకారం అక్కల గాంధీ తన కారులో జగ్గయ్యపేట నుంచి కొండపల్లి వస్తున్నారు. శ్రామిక నగర్ (కొత్త గేటు) వద్ద రోడ్డు పక్కన నిలిపిన బూడిద ట్యాంకర్ అకస్మాత్తుగా రోడ్డు మీదకు వచ్చి గాంధీ కారును ఢీ కొట్టబోయింది. కారు నడుపుతున్న గాంధీ సోదరుడు చాకచక్యంతో బూడిద ట్యాంకర్ ను తప్పించి కుడి వైపునకు తిప్పి డివైడర్ ను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో గాంధీ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కారులో ఆయనతో పాటు జనసేన పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, మరొకరు కూడా ఉన్నారు. జరిగిన ఘటనను వెంటనే గాంధీ ఎన్టీటీపీఎస్ కొత్తగేటు వద్ద ఎస్పీఎఫ్ సిబ్బందికి తెలియజేయగా వారు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన గాంధీ తన వాహనాన్ని ఎన్టీటీపీఎస్ కొత్తగేటు ముందు నిలిపి ఆందోళన చేశారు. బూడిద ట్యాంకర్లను రోడ్డు పక్కన పార్కింగ్ చేయవద్దని ఎన్నిసార్లు చెప్పినా తీరు మారడం లేదని, దీనిపై యాజమాన్యం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజల ప్రాణాలతో ఎన్టీటీపీఎస్ యాజమాన్యం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కారు మీదకు బూడిద ట్యాంకర్ అకస్మాత్తుగా దూసుకు రావడంలో కుట్ర కోణం దాగి ఉందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరిపించాలని పట్టుబట్టారు. గాంధీ ఆందోళనతో దిగివచ్చిన ఎన్టీటీపీఎస్ అధికారులు, భద్రతా అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని సర్దిచెప్పారు. మరోసారి ఇలా పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. బూడిద ట్యాంకర్లను రోడ్డు పక్కన నిలుపకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# బయో ఏషియా సదస్సుకు రండి

**కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ఆహ్వానం**
**పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని కోరిన మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ :ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక ంగా ఈ నెల 25,26 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించనున్న "బయో ఏషియా 2025" సదస్సుకు హాజరు కావాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ రంగాలకు చెందిన ఇన్నోవేటర్స్, పాలసీ మేకర్స్, ఇండస్ట్రీ లీడర్స్ ను ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాల కంటే వేగంగా దూసుకెళ్తున్న తెలంగాణ కు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మెగా లెదర్ పార్కులు, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలెప్ మెంట్ కార్పోరేషన్(ఎన్ఐసీడీసీ) జహీరాబాద్ నోడ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రపంచస్థాయిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేందుకు దోహదపడే ఓసాకా ఎక్స్ పో 2025 సదస్సులో పాల్గొనేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ అధికారికంగా లేఖను అందజేశారు. బయో ఏషియా సదస్సులో పాల్గొనేందుకు అంగీకరించిన కేంద్ర మంత్రిని మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు.

# మూసాపేట సర్కిల్ లో 5 బిల్డింగులు సీజ్

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవు.**




**కూకట్ పల్లి,ఫిబ్రవరి14 (వార్తప్రభ):** మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 బిల్డింగులను జిహెచ్ఎంసి అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని వసంత నగర్ లో మూడు అక్రమ నిర్మాణాలను భగత్ సింగ్ నగర్ లోని మరో రెండు అక్రమ నిర్మాణాలను సీజ్ చేసి నిర్మాణదారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. భవన నిర్మాణదారులు తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవని సూచించారు. అక్రమ నిర్మాణదారులకు ముందస్తు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో భవనాన్ని సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో పలుచోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు.

# మార్చి 28 న జర్నలిస్ట్ ల ఉగాది సంబరాలు

- **సమస్యలు పై కూటమి నేతలకు వినతులు**
- **వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం లో గంట్ల**



**అక్కయ్యపాలెం. ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** జర్నలిస్ట్ లు, వారి కుటుంబ సభ్యులు కోసం ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా మార్చి 28 న ఉగాది సంబరాలు నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు తెలిపారు..శుక్రవారం ఇక్కడ అక్కయ్య పాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేట్ హోటల్ లో ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ విశాఖ యూనిట్ కార్య వర్గ సమావేశం నిర్వహించి పలు అంశాలు కు సంబందించి చర్చించారు.. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఈ సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు..ఆరోజు ఉదయం అల్పాహారము నుంచి మద్యాహ్నం విందు వరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు..సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణము నిర్వహించి పంచాంగ పుస్తకాలు అందచేస్తామన్నారు..లక్కీ డీప్ ఏర్పాటు చేసామన్నారు.. జర్నలిస్ట్ లకు సంబందించిన పలు సమస్యలు పదకాలు అమలు కోసం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని,జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే ఇందుకు సంబంధించి హామీలు ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా జర్నలిస్టులకు సంబంధించి రూపకల్పన చేసిందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు అందజేశామన్నారు. కాబట్టి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని గంట్ల శ్రీను బాబు కోరారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ అర్బన్ అధ్యక్షులు. పి నారాయణ కార్యదర్శి జి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ గత నెల 20 నుంచి నేటి వరకు సుమారు 650 మంది వర్కింగ్ జర్నలిస్టులు తమ యూనియన్ లలో సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. త్వరలోనే అనకాపల్లి అల్లూరు జిల్లాల సభ్యత్ నమోదు కార్యక్రమం కూడా పూర్తి చేయనున్నట్లు వీరు వివరించారు. రాష్ట్ర కార్యవర్గం ద్వారా సభ్యులు జాబితా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరం రవికుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ. సాంబ శివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, కార్యదర్శి కొచ్చెర్ల శ్రీనివాస్,గాజువాక, మధురవాడ,యూనియన్ నేతలు గొడబ రాంబాబు, ఆనంద్,రంగ ధామము, కోశాధికారి సీతా రామ మూర్తి, రాజశేఖర్, నాయుడు గణపతి, బొబ్బర ప్రసాద్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వల్లభనేని వంశీకి 14 రోజుల రిమాండ్



**గన్నవరం, ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** గన్నవరం వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి విజయవాడ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆయనతోపాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న లక్ష్మీపతి, కృష్ణప్రసాద్‌కు కూడా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు గురువారం రాత్రి విజయవాడ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వం తరఫున వీరగంధం రాజేంద్ర ప్రసాద్, వంశీ తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. రాత్రి 11 నుంచి అర్ధరాత్రి 1.45 వరకు ఇరుపక్షాల వాదనలు కొనసాగాయి. ఈ వాదనలు కొలిక్కి రాకపోవడంతో న్యాయమూర్తి అదనంగా మరో అరగంటపాటు వాదనలు విన్నారు. అనంతరం ముగ్గురికీ 14 రోజుల చొప్పున రిమాండ్ విధించారు. మరోవైపు వంశీ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు వెల్లడించారు. సత్యవర్ధన్‌ను బెదిరించడంలో వంశీ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. మరణ భయంతోనే వంశీ అనుచరులు చెప్పినట్లు సత్యవర్ధన్ చేశాడని పోలీసులు గుర్తించారు. " వంశీకి నేర చరిత్ర ఉంది. అతనిపై ఇప్పటి వరకు 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా సీపీ ఆదేశాలతో 4 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. విశాఖ పోలీసుల సమాచారంతో విజయవాడ తీసుకొచ్చాం. ఈ కేసులో ఏ9గా ఉన్న రామును కలవాలని వంశీ బలవంతం చేశారు. సత్యవర్ధన్ ఫిర్యాదును వెనక్కి తీసుకోవడంలో ఏ7, ఏ8 కీలకంగా వ్యవహరించారు" అని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.తెదేపా కార్యాలయంలో పని చేసే సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి దాడి చేశారన్న అభియోగంపై గురువారం ఉదయం వంశీని ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వంశీతో పాటు మరికొందరిపై అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేయగా.. ఇదే కేసులో నిందితులుగా ఉన్న ఎలిమినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మీపతిని విజయవాడలో అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ పడమట పోలీస్ స్టేషన్‌లో సత్యవర్ధన్ వాగ్మూలం నమోదు చేశారు. వంశీని విజయవాడ తీసుకొచ్చి కృష్ణ లంక పోలీస్‌స్టేషన్‌లో దాదాపు 8 గంటల పాటు పోలీసులు ప్రశ్నించారు. అనంతరం వంశీతోపాటు మిగతా నిందితులకు విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు.

# ట్రాన్స్ ఫార్మర్ల దొంగ అరెస్ట్

**వివరాలు వెల్లడించిన పొదలకూరు ఎస్.ఐ హనీఫ్.**



**పొదలకూరు ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** చాలా రోజులుగా రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ట్రాన్సఫార్మర్ల దొంగను ఎట్టకేలకు పొదలకూరు పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.ఎస్.ఐ హనీప్ తెలిపిన వివరాల ప్రకారం పొదలకూరు మండలం అమ్మవారి పాళెం గ్రామానికి చెందిన కట్టా ప్రసాద్ గత కొన్ని రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ లను దొంగతనం చేస్తుండేవాడు.పొదలకూరు మండలం నెల్లూరు గ్రామీణ మండలం బుచ్చి టిపి గూడూరు ముత్తుకూరు వింజమూరు వెంకటాచలం మండలాల్లో మొత్తం 27 కేసుల్లో ట్రాన్స్‌ఫార్మర్ వైర్ దొంగతనానికి పాల్పడ్డాడు. పలు మండలాలలో పొలాలలో వరుస దొంగతనాలు చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తూ ఉండేవాడు శుక్రవారం నాడు అమ్మవారి పాలెంలో పోలిసులు రెక్కీ నిర్వహించి ఎస్.ఐ హనీఫ్ వారి సిబ్బందితో కలిసి కట్టా ప్రసాద్ ను అరెస్టు చేశారు అతను నుంచి 90 కేజీల రాగి వైరు రూ1,50,000 రికవరీ చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.ఈ దాడుల్లో ఎస్. ఐ తో పాటు స్టేషన్ సిబ్బంది షేక్ షరీఫ్ అక్తర్ భాష ,రసూల్ పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను లీడర్ గా నిలపాలి

- **తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది**
- **ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలు**
- **రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి జరుగుతుంది, భూగర్భ జల వనరులు పెరిగాయి**
- **హైదరాబాద్ పరిసరాల్లో పూల సాగును నాబార్డు ప్రోత్సహించాలి**
- **గత పది సంవత్సరాలు సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారు**
- **ఐకెపిల ద్వారా ఆర్గానిక్ సాగును ప్రోత్సహించాలి**
- **వ్యవసాయ పంపు సెట్లు క్రమంగా సోలార్ పవర్ పంపుసెట్లుగా మార్చేందుకు దృష్టి సారించాలి**
- **నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)**దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి 15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5%. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం 3.56 లక్షలగా ఉందని తెలిపారు. అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నాం అనేదే మెరుగైన ప్రయాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభివర్ణించారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందని రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగాన్ని విస్తరించాలని కోరారు. నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగి రైతులు అనేక పంటలు పండించే స్థాయికి చేరుకున్నారని, నీటి కొరత ఉన్న జిల్లాలను గుర్తించి నాబార్డ్ తన సహకారాన్ని మరింత విస్తరించాలని కోరారు. నీటిని ఆదా చేసే డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయడంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. విపరీతమైన ఎండ ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ దేశంలో అద్భుతమైన వ్యవసాయ వృద్ధిని సాధించారని వివరించారు. మన రాష్ట్రం మామిడి, పసుపు, మిర్చి, చిరుధాన్యాలు వంటి విలువైన పంటలకు పేరుగాంచిన రాష్ట్రం. కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహించడం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులకు శిక్షణ ఇవ్వడం వంటి పనులు నాబార్డు చేపట్టాలని కోరారు. మహారాష్ట్రలో ఆల్ ఫోన్స్ రకం మామిడిని సాగు చేస్తున్నారు. ఇది ఎగుమతిలో ఒక మోడల్ గా ఉన్నది. మహారాష్ట్ర తరహా భూమి, ఇతర వనరులు మన రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో ఆల్ ఫోన్స్ రకం మామిడి సాగుకు రైతులను ప్రోత్సహించాలని కోరారు. గత పది సంవత్సరాలపాటు పాలించిన వారు రాష్ట్రంలో సైంటిఫిక్ సాగును నిర్లక్ష్యం చేశారని తిరిగి ఆ రంగం వైపు వ్యవసాయ శాఖ, నాబార్డు అధికారులు దృష్టి సారించాలని కోరారు. గ్రీన్ హౌస్, పాలీ హౌస్, డ్రిప్, స్ప్రింక్లర్ ల ద్వారా పంటల సాగుకు ప్రోత్సాహం అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్, మొబైల్ క్రెడిట్ వ్యవస్థలను విస్తరించాలని, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. డిజిటల్ బ్యాంకింగ్ రంగంలో కెన్యా దేశం M -pesaద్వారా ఆత్మక మార్పు తెచ్చిందని ఉదహరించారు. సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా లక్షల సంఖ్యలో ఉపాధి, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఎడిబుల్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడకుండా ఉండడానికి మనదేశంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో మలేషియా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని తెలంగాణలోనూ ఆయిల్ ఫామ్ సాగును బలోపేతం చేయాలని కోరారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి సహకారం అందించి సుస్థిరమైన అభివృద్ధి సాధనకు నాబార్డ్ ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ పంపు సెట్లు ప్రస్తుతం ఉచిత విద్యుత్తు పథకం ద్వారా కొనసాగుతున్నాయి, వీటిని క్రమంగా సోలార్ పంపుసెట్లు గా మార్చేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. సోలార్ వైపు వెళ్లడం మూలంగా ఆర్థికంగా లాభం పొందడమే కాదు, వాతావరణ కాలుష్యాన్ని పెద్ద సంఖ్యలో తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రీన్ పవర్ ఉత్పత్తిలో జర్మనీ ప్రపంచ లీడర్ గా ఉంది.. ఈ రంగంలో దేశంలో మన రాష్ట్రం లీడర్గా ఎదిగేందుకు నాబార్డు సహకారం అందించాలన్నారు. కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి ఇంధన శాఖ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు.

# ఎన్నికల్లో పీవో, ఏపీవోల పాత్ర కీలకం

**- ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహనతో విధులు నిర్వర్తించాలి - చిత్తశుద్ధి, అంకితభావంతో నిష్పక్షపాతంగా పోలింగ్ నిర్వహించాలి - పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ, ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)**ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికలను నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవో), సహాయ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో) పాత్ర కీలకమని.. వీరు ప్రతి అంశంపైనా స్పష్టమైన అవగాహన పెంచుకొని చిత్తశుద్ధి, అంకితభావంతో నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.ఈ నెల 27న ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 272 మంది పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. పోలింగ్‌కు ముందు సన్నద్ధత, పోలింగ్ స్టేషన్ నిర్వహణ, పోలింగ్‌కు అవసరమైన సామగ్రి, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, పోల్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వివిధ రకాల ఫారాలపైనా అవగాహన కల్పించారు. నేరుగా బ్యాలెట్ బాక్సు పనితీరును పీవో, ఏపీవోలకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురయ్యేందుకు అవకాశముంది? వాటిని అప్పటికప్పుడు ఎలా అధిగమించాలనే విషయాలను శిక్షణ కార్యక్రమాల ద్వారా తెలుసుకోవాలన్నారు. ఇదివరకు ఎన్ని ఎన్నికల విధుల్లో పాల్గొన్నా ప్రతి ఎన్నికను కొత్తదిగానే భావించి, అప్రమత్తంగా ఉన్నప్పుడే ఎన్నికలను విజయవంతంగా నిర్వర్తించేందుకు వీలవుతుందన్నారు. నిర్వర్తించాల్సిన విధుల గురించి క్రమశిక్షణతో తెలుసుకొని.. ఆత్మవిశ్వాసంతో పోలింగ్ ప్రక్రియకు సిద్ధమవాలన్నారు. పీవో, ఏపీవోలు నిర్వహించాల్సిన వివిధ ఫారాలు, రిజిస్టర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ విధులను విజయవంతంగా పూర్తిచేసేందుకు అవసరమైన అవగాహన పెంపొందించుకునేందుకు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌వో, సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, మాస్టర్ ట్రైనర్లు బి.బసవేశ్వరరావు, ఎస్‌కే సైదా సాహెబ్, కె.రాజశేఖర్, జె.రామకృష్ణ, ఎండీ హుస్సేన్, ఎండీ రఫీ, వి.కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా మున్సిపల్ పాఠశాలల్లో ఎమ్మెల్యే రాము ప్రచారం



గుడివాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఉపాధ్యాయులు మద్దతుగా నిలవాలని.. మంచి వ్యక్తిని శాసనమండలిలోకి పంపితే ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఎమ్మెల్యే రాము శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. గుడివాడ పట్టణంలోని ఏకెటిపి, గాంధీ, ఎస్‌పిఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాము.. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా కరపత్రాలు పంపిణీ చేస్తూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. ఆలపాటి రాజేంద్రప్రసాద్ లాంటి మంచి వ్యక్తి శాసనమండలిలోకి అడుగుపెడితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మకరరావు, ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి.వి.ఎం.డి ప్రసాద్, ఏ.ఎస్.వి ప్రసాద్, మడక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బర్నబాస్ సజ్జ 50వ వివాహ వార్షికోత్సవం

- మార్చి 1 వరకు ప్రతిరోజు పేదలకు భోజన సదుపాయం



గుడివాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : గుడివాడ గాస్పల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ బర్నబాస్ సజ్జ జీవన రాణి 49వ వివాహ వార్షికోత్సవ దైవ పరిచర్యలో అడుగుపెట్టి 50 వసంతాలు ప్రారంభమైన సందర్భంగా ఫిబ్రవరి 14 నుండి మార్చి 1వ తారీకు వరకు ప్రతిరోజు 100 మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. మొదటిది గుడివాడ మహిళా మండలి వారు నిర్వహించే మమత వృద్ధుల ఆశ్రయాన్ని దర్శించి అక్కడ ఉన్న వృద్ధులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. అలాగే గుడ్లవల్లేరు లోని కాలువ గట్టున డేరా లో నివసించే 60 మందికి భోజన సదుపాయాలు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. మార్చి 1వ తారీకు నుంచి ప్రతిరోజు వివిధ స్థలాలలో మరియు అన్న క్యాంటీన్ ద్వారా వందలాది మందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గుడివాడ చుట్టుప్రక్కల ఉన్న దీనులు అభాగ్యులకు దైవజనులు 100 మందికి పైగా భోజన వసతులు ఏర్పాటు చేయటం జరుగుతుందని రెవరెండ్ బర్నబాస్ సజ్జ దంపతులు పేర్కొన్నారు.

# నూతన ఔషధాలు కనిపెట్టే విధంగా విద్యార్థులు రూపాంతరం చెందాలి




గుంటూరు,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : స్థానిక టి జె పి యస్ కళాశాల పి. జి. రసాయన శాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో "హైపర్ వాలెంట్ అయోడిన్ మీడియేటర్ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఐసోబెంజొఫ్యూరనూన్స్ మరియు ఐసో క్రొమోమోన్స్ "అనే అంశం మీద జాతీయ అంతర్జాల వెబినార్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ వెబినార్లో రీసోర్స్ పర్సన్ గా డాక్టర్ గౌతమ్ కొమ్మూరు (పోస్ట్రాల్ రీసెర్చ సైంటిస్ట్, చైనా ) పాల్గొన్నారు. మానవ జీవితంలో రసాయన శాస్త్ర ప్రాముఖ్యత చాలా కీలకం గా ఉంటుందని అదే విదంగా అయోడిన్ బెంజొ కాంపౌమ్స్ ను ఔషధాలలో వేరే మెడికల్ తో కలిపి ఉపయోగకరంగా చేయవచ్చునని చెప్పారు. విద్యార్థులు మెడికల్ పరిశ్రమలో ప్రవేశించి శాస్త్ర వేత్తలుగా రూపాంతరం చెందాలని, దేశానికి నూతన ఔషధలు కనిపెట్టాలని సూచించారు. ఈ వెబినార్ లో రసాయన శాస్త్ర విభాగాదిపతి యమ్. యల్. యన్. రాజగోపాల్ బి , అధ్యాపకులు షేక్ సల్మాసుల్తానా మరియు 250 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అభివృద్ధి దిశగా ప్రయాణించే ఇటువంటి చక్కని వెబినార్ ఏర్పాటు చేసినందుకు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె. వి. బ్రహ్మం అభినందనలు తెలియచేశారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ తోనే పట్ట భద్రులకు న్యాయం - కూటమి నాయకులు



కృత్తివెన్ను,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో, పెడన నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సీ ఎన్నికల ప్రచారంలో మండల మరియు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు కలిగిన గ్రాడ్యుయేట్స్ అందరు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 అంకె వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కృత్తివెన్ను లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసే ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులకు ఆయన వల్లనే న్యాయం జరుగుతుందని పట్టభద్రుల సమస్యలను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తారని సమస్యలకు పరిష్కారాలు చూపిస్తారని ప్రచారంలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఒడుగు తులసి రావు చేకూరి వెంకట రావు నడకుదుటి ఆంజనేయులు కూనసాని చిన్నా తోట ధనుంజయ పాశం మల్లేశ్వరరావు నాగిడి చెన్న కేశవ రావు రామ కృష్ణ అప్పి ఈగలపాటి భాస్కర రావు సర్పంచ్ యేసుబాబు ఎస్ కళ్యాణ్ కె పురుషోత్తమ ఏసు బాబు మరియు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హైస్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన



కోడూరు,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో హై స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు విశ్వనాథపల్లి పాఠశాల ప్రాంగణంలో నిరసన తెలియజేశారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థులు తల్లిదండ్రులు సమావేశం అయ్యారు. విశ్వనాథపల్లి పాఠశాలలో మండలంలోని పాఠశాల కంటే అత్యధికంగా 103 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఇబ్బందులను గుర్తించి ఈ పాఠశాలనే హైస్కూల్ గా ప్రమోట్ చేయాలని కోరారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, డ్రాయింగ్ బుక్స్ అందజేత



ఆగిరిపల్లి, ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : ఆగిరిపల్లి మండలం సగ్గూరు మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల నందు పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ఉప్పులూరి ప్రభాకర్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, డ్రాయింగ్ బుక్స్ అందచేయడం జరిగింది. ప్రభాకర్ మండల పరిషత్ పాఠశాల వేంపాడు నందు ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అరుణ, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, శ్యామ్ పాల్గొనడం జరిగింది. అలాగే విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా.. ?

- వైకాపా నేతలను ప్రశ్నించిన కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు..



గుడివాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : వల్లభనేని వంశీని కూటమి ప్రభుత్వం కక్షగట్టి అక్రమంగా అరెస్టు చేసిందని సజ్జల రామకృష్ణారెడ్డి గాని, వైసిపి నాయకులకు గాని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానిక ధనియాల పేటలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగరాజులు మాట్లాడుతూ సభ్యత.. సంస్కారం లేని లేని వంశీని అరెస్ట్ చేయడం నిజంగా ఈరోజు ఆనందించరోజు అన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. గత ప్రభుత్వ పాలనలో కూటమి పార్టీల నాయకులను ఎంత ఇబ్బంది పెట్టారో.. ప్రతి ఒక్కరికి తెలుసునని పేర్కొన్నారు. కేవలం దురహంకారం తోనే చేసిన కేసు పెట్టిన వ్యక్తిని దుర్భాషలాడి దౌర్జన్యానికి పాల్పడటం శోచనీయమన్నారు. ఇందులో కూటమి నాయకులకు ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రజలపట్ల మేక వెన్న పులిలా వ్యవహరించిన మీరా అంటూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేది నైతిక హక్కు హక్కు లేదన్నారు. రాజకీయాలు అంటేనే ఈరోజు ప్రజలు ఈసడించుకునే స్థితికి తెచ్చారని దుయ్యబట్టారు. పాపం పండే రోజు వచ్చిందని.. ఈ క్రమంలోనే వంశీ అరెస్ట్ అయ్యాడన్నారు. నిజమైన వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలనీ హితవు పలికారు.

# గాదే మోహన్ బాబుకు సతీవియోగం..

- గాదే సతీమణి సుజాత రెండవ జత నేత్రాల (కార్నియా) సేకరణ..



గుడివాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : వాసవీ క్లబ్ జిల్లా నాయకులు, నేత్రదాన ప్రోత్సాహకులు గాదే మోహన్‌బాబు సతీమణి సుజాత (58) గురువారం ఉదయం కన్నుమూశారు. మోహన్‌బాబు దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఉదయం కొద్దిపాటి అస్వస్థతకు గురికావడంతో విజయవాడకు తీసుకువెళ్ళారు. అయితే మార్గ మద్యలో కంకిపాడులో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో తక్షణమే వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు, సుజాత కన్నుమూశారు. సుజాత అకాల మరణం మోహన్ బాబు కుటుంబ సభ్యులను, ఆత్మీయులను విషాధంలోకి నెట్టింది. శుక్రవారం అంత్య క్రియలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**గాదె సతీమణి సుజాత నేత్రాలు సేకరణ.. :** వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ రెండవ జత నేత్రాల (కార్నియా) సేకరణ గురువారం రాత్రి మన క్లబ్ సభ్యులు వి203ఏ జిల్లా సహాయ కార్యదర్శి వాసవియన్ గాదే మోహన్ బాబు సతీమణి వాసవి యన్ సుజాత అకాల మృతి చెందినారు. ఎన్నెన్నో నేత్రాల (కార్నియాలు) జతలు సేకరించిన గాదె మోహన్ బాబు వారి సతీమణి మరణానంతరం నేత్రాలు (కార్నియా) దానం చేయించినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెద్దమల్లు లక్ష్మీనారాయణ, గుప్తా కార్యదర్శి పెద్దమ్మలు గోపాలకృష్ణమూర్తి, కోశాధికారి పెదమల్లు గంగాధరరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిట్టూరి శ్రీనివాసరావు. చిట్టూరి అనిల్, కొల్లిపర అనసూయ, కొత్త కుటుంబరావు మరియు క్లబ్ అధ్యక్షులు సభ్యులు ఆర్యవైశ్య సంఘ పెద్దలు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు.

# తపసిపూడిలో అంగన్వాడీలకు శిక్షణ తరగతులు



పెడన,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : పోషణ్ భీ పధాయి భీ కార్యక్రమంపై అంగన్వాడీలకు శుక్రవారం నాడు తపసిపూడి లో శిక్షణా తరగతులు జరిగాయి. బందరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 13వ తేదీన నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం 15వ తేదీ వరకు జరగనుంది. గ్రామంలోని జిల్లా పరిషత్తు హైస్కూల్లో మెయిన్ అంగన్వాడీలు 40 మందికి గూడూరు జిల్లా పరిషత్తు హైస్కూల్లో 40 మందిటీచర్స్ కి కాలో ఖాన్ ఉన్నత పాఠశాలలో 40 మంది టీచర్స్ కి మల్లవోలు ఉన్నత పాఠశాలలో 40 మంది టీచర్స్ కి మొత్తం 160 మంది టీచర్స్ కి శిక్షణ అందించారు. ఈ అవగాహన సదస్సులో ప్రాజెక్టు సిడిపిఓ గ్లోరీ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎ లక్ష్మి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# రక్తహీనతకు పోషకాహారంతో చెక్

- రక్తహీనతపై అవగాహన అవసరం
- చిరుధాన్యలతో రక్తం మెరుగుపడుతుంది
- లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి






విశాఖపట్నం,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : ప్రతి ఒక్కరు పోషక విలువలు కలిగిన అహారాన్ని తీసుకోవాలని, చిరు ధాన్యాలు తీసుకోవడం ద్వారా రక్తహీనతను జయించవచ్చని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు. ప్రపంచం వ్యాప్తంగా రక్తహీనత అవగాహన దినోత్సవం సందర్భంగా లీ ఫార్మా లిమిటెడ్, జేసీఐ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో సుమారు 200 మందికి పైగా యువతులకు రక్త పరీక్షలు చేశారు. అనంతరం వారికి రక్తహీనతను ఎలా అధిగమించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రోజూ ప్రోటీన్లు కలిగిన అహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, జేసీ రమ్య ఆగతి, లీ ఫార్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రన్ ఫర్ క్లీన్ & గ్రీన్ గుడివాడ నినాదంతో 10కె రన్



గుడివాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : ఈనెల 16వ తేదీన ఎన్.టి.ఆర్. స్టేడియం నందు జరగబోవు "పర్వతనేని జగన్మోహన రావు మెమోరియల్ 10కె రన్" లో గుడివాడను శుభ్రం చేయడానికి రడీగా ఉన్నాము అని తెలియచేయడానికి ఈ రన్‌ను ఒక వేదికగా తీసుకుంటున్నాము. గుడివాడ లో ఉన్న స్కూల్స్ మరియు కాలేజీల్లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ఈ రన్లో పాల్గొని మన గుడివాడను మనం బాగు చేసుకుంటున్నాము అని ప్రపంచానికి తెలిసేలాచేద్దామని స్టేడియం కమిటీ తరుపున ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతూ "లెట్ అస్ రన్ ఫర్ క్లీన్ & గ్రీన్ గుడివాడ" అనే నినాదంతో ఈ రన్‌ను విజయవంతం చేయాలని స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డా॥ పొట్లూరి వంశీ కృష్ణ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ జాయింట్ సెక్రటరీ కిలారపు రంగ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, వల్లభనేని లక్ష్మి కృష్ణ వరప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాస రావు లు పాల్గొన్నారు.

# తులసిబాబు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

- ఇటీవల వాదనలు విని తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు.. నేడు పిటిషన్ కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం




గుడివాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులిసిబాబుకు ఏపీ హైకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. గుంటూరు డిస్ట్రిక్ట్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తులసిబాబు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. అయితే ఈ పిటిషన్ ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇటీవలే ఈ పిటిషన్ పై వాదనలు ముగియగా, తీర్పును నేటికి రిజర్వ్ చేశారు. తాజాగా, తులసిబాబు బెయిల్ పిటిషన్ ను కొట్టివేస్తున్నట్టు హైకోర్టు తీర్పును వెలువరించింది. ఈ కేసులో ముఖ్య నిందితులు ఇంకా అరెస్ట్ కావాల్సి ఉందని, ఈ దశలో బెయిల్ ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న సీఐడీ రిటైర్డ్ అదనపు డీఎస్పీ విజయ్ పాల్ కు ఇటీవల గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే, తులసిబాబు గుంటూరు కోర్టులో కాకుండా హైకోర్టులో బెయిల్ పిటిషన్ వేసి ఎదురుదెబ్బ తిన్నాడు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు



కృత్తివెన్ను,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని కృత్తివెన్ను మండలంలో ఎంపీడీవో కార్యాలయం నందు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భి పడాయి బి మూడు రోజులు శిక్షణ కార్యక్రమం 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషణ మరియు విద్య గురించి, గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన ఆహారం ఆరోగ్య జాగ్రత్తలు గురించి ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన ఈ శిక్షణ ద్వారా వారి అంగన్వాడీ పరిధిలో తల్లులకు అవగాహన కల్పించడం ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఎం సముద్రవేణి ఈ శిక్షణా తరగతులకు పాల్గొన్నారు పిల్లల్లో పోషణ గురించి ,తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కార్యకర్తలకు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులలో సూపర్వైజర్స్ శ్యామల గౌరీ రాఘవమ్మ ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిరస్త్రాణం భారం కాదు... బాధ్యత...

- శిరస్త్రాణం ప్రాణం కాపాడే అస్త్రం ..
- "హెల్మెట్ పెట్టు చాక్లెట్ పట్టు "
- వినూత్న శైలిలో శిరస్త్రాణ అవగాహన






విజయవాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ) : శిరస్త్రాణం ధరించటం భారం కాదని, అది బాధ్యతని, ప్రాణాలు కాపాడడంలో హెల్మెట్ అస్త్రం వంటిదని ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గరలో వాహనదారుల భద్రత కోసం రవాణాశాఖ అధికారులు శిరస్త్రాణం ధారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. విభిన్న శైలిలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో హెల్మెట్ ధరించిన ప్రతి ఒక్కరికి అధికారులు చాక్లెట్లను పంపిణీ చేశారు. "హెల్మెట్ పెట్టుకో చాక్లెట్ పట్టుకో అని నినాదంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎ. మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ. మోహన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, తద్వారా ప్రమాదాల కొని తెచ్చుకుని వ్యక్తిగతంగా కుటుంబపరంగా ఇబ్బందులు పడటం చేయొద్దన్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం వాహనదారులతోపాటు కుటుంబ సభ్యుల జీవితాలను సైతం అస్తవ్యస్తంగా మారుస్తుందన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాలకు గురైన వారిలో సంవత్సరానికి వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వలన ప్రాణాలకు ఒక రక్షణ కవచంగా ఉంటుందన్నారు. ప్రమాద సమయంలో మన ప్రాణాలకు అస్త్రంలా ఉపయోగపడుతుందన్నారు. చాలామంది వాహన చోదకులు తమకు ఎటువంటి ప్రమాదం జరగదని భావిస్తుంటారని కానీ మీరు సక్రమమైన విధానంలో వాహనం నడుపుతున్నప్పటికీ ఎవరైనా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలలో సైతం ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. సమాజంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయినప్పుడు తమ సంతానం విద్యకు దూరమై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనలు ప్రతి ఒక్కరం వింటున్నామన్నారు. అటువంటి విపత్కర పరిస్థితులు వాహన చోదకుల కుటుంబాలకు ఏర్పడకూడదంటే ప్రతి ఒక్కరూ తమ కుటుంబం కోసమైనా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తనను నమ్ముకున్న వారికి జీవితాంతం తోడుగా ఉండి వారి భవిష్యత్తు జీవితం ఉన్నత స్థాయిలో చూడాలనుకుంటే హెల్మెట్ ధారణ తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్లు అసౌకర్యాన్ని కలిగిస్తాయి, హెల్మెట్ పెట్టుకోవడం వల్ల జుట్టు చిట్లిపోతుంది వంటి అసంబద్ధ వాదనలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ తమ ప్రాణం తెలుసుకోవాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు మీ తలను రక్షించుకోవడం హెల్మెట్ యొక్క ప్రాథమిక విధి అన్నారు. ప్రమాదంలో వాహనదారుడు రోడ్డుపై పడిపోవడం లేదా ఢీకొన్నప్పుడు కలిగే ప్రభావాన్ని తట్టుకునేలా హెల్మెట్ ఉపయోగపడుతుందన్నారు. తల పుర్రె పగుళ్లు లేదా మెదడు దెబ్బతినడం వంటి తీవ్రమైన తల గాయాల కాకుండా కాపాడుతాయన్నారు. మీరు ధరించే హెల్మెట్ వలన మీ కుటుంబ సభ్యులను కూడా రక్షిస్తుందనే నిజాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు రోడ్ల పైకి ప్రవేశం లేదని చెప్పారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులపై కేసులు నమోదు చెయ్యడం లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీవోలు ఆర్ ప్రవీణ్, కే వెంకటేశ్వరరావు, వాహన తనిఖీ అధికారులు వి. పద్మాకర్, ఎ. ఉదయ శివప్రసాద్, డీవి రమణ, బి. శ్రావణి, గీతాంజలి, ప్రియదర్శిని, కెవి రవిగోపాల్, బి ఉమ మహేశ్వరరావు, లాజర్ బాబు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, కార్యాలయ పరిపాలన అధికారులు సత్యనారాయణ, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ఎన్. ఎస్. ఎస్. కోఆర్డినేటర్ శ్రీదేవి మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ సన్నిధి లో ఏ.పి.సి.మహేశ్వరరావు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ జి.మహేశ్వర రావు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఆలయ అర్చకులు ఆశీర్వాదించి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ డీ కో - ఆర్డినేటర్ వెంకటేశ్వర్ రావు, సీ. ఆర్.పీ. జొన్నలగడ్డ చిన్న గోపాల రావు పాల్గొన్నారు.

## టిడిపిలో నిరాదరణకు గురైన పోతార్లంక

● ఉన్నత స్థానాలకు ఎదిగిన సహచరులు



**పెడన,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : రాజకీయాలు కూడా అందరికీ అచ్చిరావు. ఇందుకు చాలా కారణాలు ఉంటాయి. కొంతమందిని అందలమెక్కించిన రాజకీయాలు మరి కొంతమంది కి ఆశించినంత రీతిలో కలిసి రావు. ఎంత కష్టపడినా గొర్రెకు బెత్తెడు తోక లాగానే మిగిలి పోవలసి వస్తుంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా బీసీ నాయకుడు పోతార్లంక నాగేశ్వరరావుని చెప్పుకోవచ్చు. ఈయన పెడన పట్టణ రాజకీయాల్లో 1971 వ సంవత్సరం నుంచి కొనసాగుతున్నారు. ఆదిలో సిపిఎమ్ జనతా పార్టీ బిజెపిలో కొనసాగిన ఆయన టిడిపి ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. 1985 సంవత్సరంలో పార్టీ కార్యదర్శిగాపగ్గాలు చేపట్టారు. అలా 12 సంవత్సరాల పాటు పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావుకు ఈయన బాల్య స్నేహితుడు కూడా కావడం గమనార్హం. కొంతకాలం నక్కిన అప్పారావు బొద్దు వేణుగోపాల్ రావుల నాయకత్వంలో కార్యదర్శిగా పార్టీని ముందుండి నడిపించారు అనడంలో అతిశయోక్తి లేదు. ఆ తర్వాత ఉపాధ్యక్షునిగా అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించి జిల్లా స్థాయిలో వివిధ పదవులను చేపట్టారు. ఇదంతా పార్టీ పరంగా ఎదుగుదల మాత్రమే. ప్రభుత్వ పదవులు మాత్రం ఆయనకు దరి చేరలేదు. అయినప్పటికీ పార్టీ నాకేమిచ్చింది అని చూడకుండా పార్టీకి నేనేమిచ్చాను అనే పంథాలోనే ఆయన పని చేసిన ఆయన మొదటినుంచి కాంగ్రెస్ వ్యతిరేకి గానే ముద్రపడ్డారు. సహచరులైన దివంగత నాయకులు నడకుదిటి నరసింహారావు కాగిత వెంకట్రావువులు ఏ స్థాయికి వెళ్లారు మనకు తెలుసు. ఈయన ఆశించినప్పటికీ కనీసం పెడన మున్సిపల్ కౌన్సిల్ లో సభ్యుడు కూడా కాలేకపోయారు. ఈ విషయమై ఆయన వార్తాప్రభ తో మాట్లాడుతూ తాను పార్టీలో ఉద్దేశపూర్వకంగానే అణచివేతకు గురయ్యానని ఆవేదన చెందారు. రాజకీయాల వల్ల తాను వ్యాపారంలో కూడా నష్టపోయానని చెప్పారు. ప్రస్తుతం ఆయన పార్టీలోనే ఉన్నప్పటికీ పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

## కోడి సంబంధిత ఉత్పత్తులను తినవద్దు - గ్రామపంచాయతీ



**విస్సన్నపేట,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : బ్లడ్ ఫ్లూ వ్యాధి విస్తరిస్తున్నందున కోడి మాంసం కోడిగుడ్లు వాటిని వినియోగించే ఇతర తినుబండారాలు తినవద్దని గ్రామపంచాయతీ ఏవో హరికృష్ణ మీడియాకు తెలియజేశారు.

## ఆలపాటి విజయం కోసం శ్రమిస్తున్న పెడన మండల కూటమి నాయకులు



**పెడన,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : శాసనమండలి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం కూటమి నాయకులు శ్రమిస్తున్నారు. ఈనెల 27వ తేదీన శాసనమండలికి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు మండలంలోని చెన్నూరు చేవేంద్ర కమలాపురం పెనుమల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ నుంచి టిడిపి కూటమి బలపరచిన అభ్యర్థిగా ఆలపాటి పోటీలో ఉన్న సంగతి కూడా తెలిసిందే. స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు మండల జడ్పిటిసి సభ్యుడు అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు చెలపాటి వీరప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ తదితరులు అభ్యర్థి విజయం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. పట్టభద్రులైన వోటర్లను స్వయంగా కలుసుకొని ఆలపాటి విజయానికి సహకరించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఓటు పోలింగ్ చేసే విధానాన్ని కూడా వీరు ఓటర్లకు వివరిస్తున్నారు. మండలంలో ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులను వీరు స్వయంగా కలుస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలను సందర్శించి అక్కడ ఉన్న ఓటర్లను కలిసి రాజేంద్రప్రసాద్ గెలుపుకు దోహదపడాలని కోరుతున్నారు.

## పట్టభద్రులపై రాష్ట్ర అభివృద్ధి బాధ్యత : నులుకుర్తి వెంకటేశ్వరరావు



**కాకినాడ రూరల్/కరప,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** :కాకినాడ రూరల్ టీడీపీ ఎన్నికల సమన్వయకర్త,మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. అటువంటి ప్రభుత్వాన్ని ముందుకు నడిపే బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. కరప మండలం నడుగుదురు, గురజానపల్లి, పెనుగుదురు, కొరిపల్లి, జెడ్. భావారం, గొడ్డటి పాలెం, అరట్లకట్ట గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా పట్టభద్రులతో పాటు కూటమి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలుసుకుని కరపత్రాలు పంపిణీ చేసిన ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పథకాలే తప్ప అభివృద్ధి లేకపోయిందని, పట్టభద్రులు ఈ అంశాన్ని గమనించి కూటమి అభ్యర్థి రాజశేఖరంను గెలిపించాలని పిలుపునిచ్చారు. జనసేన మండలాధ్యక్షుడు బండారు మురళి మాట్లాడుతూ,కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పంతం నానాజీని గెలిపించినట్లే,ఇప్పుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న),మాజీ ఎంపీటీసీ మాసినేని గంగయ్య, మాసినేని శ్రీరాములు,మాసినేని వెంకయ్య,దాసరి దొరబాబు, కోన వెంకటలక్ష్మి, ముమ్మిడి శాంత కుమారి, బి. భాస్కర్ తంబయ్య, విష్ణు, శర్మ, సుబ్రహ్మణ్యం, కొండా వినాయక్, దమ్ము నూకరాజు, రెడ్డి సత్యనారాయణ, రెడ్డి లోవరాజు, తోట కృష్ణ,బోనస్ పుల్లయ్య ప్రసాద్, పబ్బిడి శ్రీరామ్ మూర్తి,వీరంరెడ్డి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసం కన్న తండ్రినే కొడుకు కడతేర్చాడు..

● హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు ● పథకం ప్రకారమే కన్న తండ్రిని హత్య చేశాడు - ఏసీపీ వై.ప్రసాదరావు



హత్య కు గురైన కడియం శ్రీనివాసరావు



తండ్రిని హత్య చేసిన కొడుకు కడియం పుల్లారావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

**మైలవరం,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : ఆస్తికోసం పథకం పన్ని సినీ పక్కిలో కన్న తండ్రినే కొడుకు కడతేర్చిన ఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొరుసుమిల్లి గ్రామ శివారు ములకలపెంట గ్రామంలో ఇటీవల చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కడియం పుల్లారావు(32) ఆన్లైన్ బెట్టింగ్స్, షేర్ మర్కెట్స్ లో డబ్బులు పెట్టుబడి పెట్టి అప్పులు అయ్యి వాటిని తీర్చడంకోసం తన తండ్రి కడియం శ్రీనివాసరావు ని ఆస్తి అమ్మమని ఒత్తిడి చేశాడు.ఆస్తి అమ్మటానికి తండ్రి ససేమిరా అనడంతో చివరికి తండ్రిని చంపి అడ్డు తొలిగించుకోవాలనుకున్నాడు ఆ కసాయి కొడుకు.అయితే తండ్రిని హత్య చేసి ఎలా తప్పించుకోవచ్చు అని వివిధ మార్గాలను అన్వేషించి, పథకం ప్రకారం తండ్రిని చంపి,ఆ నేరాన్ని అదే గ్రామానికి చెందిన వారిపొలం సరిహద్దు దారుడైన చల్లా సుబ్బారావు పై మోపడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు.పాత సరిహద్దు వివాదాన్ని సాకుగా చూపిస్తూ చల్లా సుబ్బారావు పై హత్య నేరం మోపవచ్చు అని, ఆ తరువాత తండ్రి ఆస్తిని అస్తగతం చేసుకొని జల్సాలు చేయవచ్చు అనే ఉద్దేశ్యంతో కన్న తండ్రినే హతమార్చాడు.

**పథకం ప్రకారమే కన్న తండ్రిని హత్య చేశాడు - ఏసీపీ వై.ప్రసాదరావు..**పథకం ప్రకారమే కన్నతండ్రి కడియం శ్రీనివాసరావు ని కొడుకు పుల్లారావు హత్య చేశాడని మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మధ్యాహ్నం హంతకుడు కడియం పుల్లారావు ను మీడియా ముందు ప్రవేశ పెట్టారు. అనంతరం మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్,ఎస్ఐ కె.సుధాకర్, జి.కొండూరు ఎస్ఐ కె.సతీష్ కుమార్ లతో కలిసి ఏసీపీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హత్య నేరానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. విజయవాడ పోలీస్ కమిషనరేట్, ఎన్టీఆర్ జిల్లా, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ వి రాజశేఖర్ బాబు వారి ఆదేశాలు, రూరల్ డీసీపీ మహేశ్వరరాజు సూచనల మేరకు మైలవరం సిఐ దాడి. చంద్ర శేఖర్, మైలవరం ఎస్సై కె సుధాకర్ మరియు సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి కడియం శ్రీనివాసరావు హత్యకు సంబంధించిన సాక్షాధారాలు సేకరించడం జరిగిందని ఏసీపీ ప్రసాదరావు తెలిపారు. ఆధారాలను బట్టి మృతుని కుమారుడు కడియం పుల్లారావు అను అతనిని విచారించగా మొదటగా అతను దృశ్యం సినిమా ను తలపించే విధముగా స్టొరీలు అల్లి ఏదేదో పొంతనలేని కథలు చెప్పడం జరిగిందన్నారు.విచారణ అధికారి అయిన మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్, మరియు మైలవరం సబ్-ఇన్స్పెక్టర్ తమ శైలిలో విచారించగా సదరు కడియం పుల్లారావు నేరాన్ని అంగీకరించినట్లు వెల్లడించారు.కడియం పుల్లారావు, తను నేరం చేసే ముందు తండ్రిని ఎలా చంపాలో యూట్యూబ్ లో చూసి ఒక పథకం ప్రకారం 08-02-2025 మధ్యాహ్నం 4 గంటల సమయంలో వారి పొలంలో ఉండగా ఆస్తి విషయమై తన తండ్రి తో వాగ్వివాదం పెట్టుకొని కర్రతో తీవ్రంగా దాడి చేసి చంపాడనీ,తండ్రిని చంపింది ఎవరైనా చూశారేమో, ఎవరికైనా తెలిసిందేమో చూసుకొని మైలవరం తహశీల్దార్ కార్యాలయంలో పని ఉందని అందరికి చెప్పి నమ్మించి మైలవరం వచ్చి తన తండ్రి చనిపోయిన విషయం తాను మైలవరంలో ఉండగా తెలిసినట్లు అందరిని నమ్మించడని ఏసిపి తెలిపారు. ముందుగా తను అనుకున్న పథకం ప్రకారం తన తండ్రిని చంపింది తన సరిహద్దుదారుడైన చల్లా సుబ్బారావు మరియు తన అనుచరులు చంపినట్లు గా అందరిని నమ్మించాలని కడియంపుల్లారావు ప్రయత్నించాడని, అయితే పుల్లారావు ను విచారించ గా తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. శుక్రవారం ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందని అతనిని కోర్టు ముందు హాజరుపరచటం జరుగుతుందని ప్రసాదరావు తెలిపారు.ఈ కేసులో ప్రతిభ చూపించిన మైలవరం ఏసీపీ ప్రసాదరావు, సీఐ దాడి చంద్ర శేఖర్, ఎస్ఐ కె.సుధాకర్, జి.కొండూరు ఎస్ఐ కె.సతీష్ కుమార్, గంపలగూడెం ఎస్ఐ ఎస్. శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్స్ సురేష్, వేలాద్రి, జగన్, మహేష్, మనోహర్, హొంగార్డు శ్రీను మైలవరం సిబ్బందిని విజయవాడ సిపి ఎస్.వి.రాజశేఖర్ బాబు అభినందించారు.

# రుయా ఆసుపత్రిలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



**తిరుపతి,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : రుయా ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆకస్మిక తనిఖీ చేసి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసి, మరింత మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు అందించేలా రుయా ఆస్పత్రిలోని పలు విభాగాలు పనిచేయాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు.శుక్రవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఓపికగా రుయా ఆసుపత్రి నందలి పలు వార్డులను, విభాగాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, అడ్మిట్ అయిన రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై, ఫ్యాన్లు, ఎ.సి లు, మరుగుదొడ్లు, పారిశుధ్య అంశాలు, వైద్య సిబ్బంది అందుబాటు తదితర అంశాలను పరిశీలించి అక్కడిక్కడే అధికారులకు విధి విధానాలపై సూచనలు, ఆదేశాలిచ్చారు. మెరుగైన వైద్యం కొరకు వచ్చే పేద రోగులకు వారి సంతృప్తి మేరకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు.ముందుగా క్యాజువాలిటీ ఎమర్జెన్సీ వార్డులో ఐసీయూ బెడ్లు అవసరం మేరకు లేవని గమనించిన కలెక్టర్ వైద్యాధికారులను అడిగి 40 బెడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ పారిశుధ్య కార్మికులు 220 మంది ఉండాల్సి ఉండగా అందులో ఉదయం 120 మందికి గాను 89 మాత్రమే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాజువాలిటీ,ఎమర్జెన్సీ మెడికల్ వార్డులలో మరుగుదొడ్ల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, డోర్స్, మెష్ తదితరాలు సక్రమంగా ఏర్పాటు ఉండాలని సూచించారు. అవసరమైన అల్మారాలు 4, క్రష్ ట్రైలర్స్ రెండు కొనుగోలు చేయాలని సూచించారు. ఎమర్జెన్సీ వార్డ్ నందు పేషంట్లు ఉండే బెడ్ నకు నాలుగు వైపులా క్లోజ్ చేసేలా తెరలు ఉండాలని ఆదేశించారు. వైద్యాధికారులు సిబ్బంది కూర్చునే సీటింగ్, కప్ బోర్డులు ఏర్పాటు పేషంట్లకు ఎక్కువ బెడ్లు సర్దుబాటు అయ్యేలా ఉండాలని సూచించారు. వినియోగంలో లేని పనికిరాని సామాగ్రిని నిబంధనల మేరకు డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.ఎంఆర్ఐ సిటీ స్కాన్ రిపోర్టులు పరీక్షలు నిర్వహించిన అదే రోజు పేషెంట్లకు అందించాలని సూచించారు. చికిత్స కొరకు వచ్చే పేషంట్ల సహాయకులు ఉండడానికి నిర్మాణంలో ఉన్న భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులను ప్రశ్నించగా దాత నిధుల ద్వారా నిర్మాణం చేపట్టామని నిధుల కొరత వలన ఆగి ఉందని తెలుపగా పెండింగ్ పనులు పూర్తి చేయుటకు అవసరమైన నిధులను కలెక్టర్ సమకూరుస్తామని నెలలోపు భవనాన్ని పూర్తి చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 28 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన సెంట్రల్ డ్రగ్ స్టోర్ ను మరియు న్యూ సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ ను పరిశీలించి మార్చి 15 నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు ఉండాలని అధికారులను ఆదేశించారు. రుయా నుండి ఫార్మసీ స్టోర్ సిడిఎస్ బిల్డింగ్ లోనికి ఫిబ్రవరి నెల ఆఖరి నాటికి పూర్తిస్థాయిలో షిఫ్ట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, డి ఎం హెచ్ ఓ. బాలాజీ నాయక్, ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి ఏ.చంద్రశేఖరన్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ సుబ్బలక్ష్మమ్మ, ఎ ఆర్ ఎమ్ ఓ.హరికృష్ణ, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ శివరామి రెడ్డి, హెచ్ డి ఎస్ సభ్యులు సందీప్, షేక్ ఖాజా మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రారంభం కానున్న హాకీ క్రీడా సంరంభం



**కాకినాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : 2024-25 ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ పురుషులు, మహిళల టోర్నమెంట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కాకినాడ లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానం అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి 28వ తేదీ వరకూ నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు రాష్ట్ర, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలు ఆతిధ్యం ఇస్తుండగా, కాకినాడ జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలను అందిస్తోంది.ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసారు.ఈ టోర్నమెంట్ ప్రారంభ వేడుకలు శనివారం సాయంత్రం 4 గంటలకు డిఎస్ఏ మైదానంలో జరుగుతాయి.ఈ వేడకలకు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, అర్జున, ఖేల్ రత్న అవార్డు గ్రహీతలు అతిధులుగా హాజరు కానున్నారు.వివిధ రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలు,రీజనల్ స్పోర్ట్ బోర్డుల నుండి పురుష,మహిళల టీములు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి. సుమారు 1000 మంది క్రీడాకారులు,100 మంది కోచ్ లు, మేనేజర్లు ఈ పోటీలలో పాల్గొననుండగా, శుక్రవారం సాయంత్రానికి దాదాపు 650 మంది కాకినాడ చేరుకున్నారు. ఆతిధ్యం ఇస్తున్న మన రాష్ట్రం నుండి కూడా పురుషులు,మహిళల జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. వీరందరికీ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీలు రైలు, బస్ స్టేషన్లలు, విమానాశ్రయాల వద్దే స్వాగతం పలికి ప్రత్యేక బస్సులలో వారికి కాకినాడ నగరంలోని వివిధ హొటళ్లు,అతిధి గృహాల్లో ఏర్పాటు చేసిన బస ఏర్పాటు చేసారు. కాకినాడలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహణ సమాచారంతో కాకినాడ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు పోస్టర్లు ఏర్పాటు చేయడంతో బాటు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించారు. కాకినాడ డిఎస్ఏ మైదానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ ఏర్పాటు చేయడంతో పాటు, తరచుగా జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల ఈ క్రీడకు స్థానికంగా మరింత ప్రాచుర్యం పెరిగి,మరింత ఎక్కవ మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు తయారైయ్యేందుకు దోహదం చేయనుంది. ఈ టోర్నమెంటును అపూర్వ రీతిలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి,జాయింట్ కలెక్టరు రాహుల్ మీనా గడచిన వారం రోజులుగా ఏర్పాట్లను నిత్యం స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారులకు సూచనలు,ఆదేశాలు జారీ చేస్తున్నారు.వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో 14 అంశాల వారి ఏర్పాటు చేసిన కమిటీలు యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసాయి. ఈ నెల 15 నుండి 28 వరకూ రెండు వారాల పాటు జరిగే ఈ టోర్నమెంట్ గెలుపు కోసం హొరా హొరీ పోరాటాలు, అత్యుత్తమ నైపుణ్య ప్రదర్శనలతో క్రీడా ఉద్విగ్నతను రేకెత్తించి క్రీడాకారులను, హాకీ ప్రియులను అమితంగా అలరించనుంది.

## పవన్ గాలి మళ్లిందా?

(మొదటి పేజీ తరువాయి)

ఉండవచ్చని కొందరు భావిస్తున్నారు. అయితే సీఎంకు చెప్పకపోవడం, ఫోన్‌కు కూడా స్పందించకపోవడంతో పాత ఘటనలన్నిటికి ప్రాధాన్యత ఏర్పడింది. నడుం నొప్పి నిజంగానే అంత తీవ్రంగా ఉండి ఉంటే, కేరళ పర్యటనలో ఎక్కడా అలసట లేకుండా తిరుగుతారా అన్న డౌటు వస్తుంది. ఈ పరిణామాలతో ఇప్పటికిప్పుడు టీడీపీ, జనసేనల మధ్య ఏదో జరిగిపోతుందని చెప్పలేం .చంద్రబాబు, పవన్ ల మధ్య ఉప్పు, నిప్పులా పరిస్థితి మారిందని అనలేం. కాకపోతే ప్రభుత్వం ఎంత అధ్వాన్నంగా నడుస్తోంది వెల్లడైంది. పవన్ ప్రస్తుతం పవర్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. ఏదో కొంతకాలం అలిగి, తనకు కావల్సినవి సాధించుకోవడానికి ఏమైనా ఇలా చేస్తుండవచ్చు. మరో వైపు బీజేపీ పవన్ కళ్యాణ్‌ను దక్షిణాది రాష్ట్రాలలో తిప్పి, రాజకీయ ప్రయోజనాల కోసం యత్నిస్తుందా..? అన్న సందేహం కూడా చాలామందిలో ఉంది. భవిష్యత్తులో దక్షిణాదిలో బీజేపీ ఎదగడానికి ఇలాంటి సినీ నటులు కొందరిని వాడుకుంటే వాడుకోవచ్చని చెబుతున్నారు. కేరళలో ఇప్పటికే ప్రముఖ నటుడు గోపికి కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది.

## ఆయుర్వేదంతో అన్ని రోగాలు మటుమాయం

● పిళ్లైయార్ ఆయుర్వేద వైద్యశాల ఆరోవార్షికోత్సవ వేడుకల్లో గురుమూర్తి, సీమకుమారి






**విజయవాడ,ఫిబ్రవరి 14 (వార్తాప్రభ)** : ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఆయుర్వేద వైద్య విధాన పద్ధతుల ద్వారా అన్ని రోగాలూ నయమవుతూ మటుమాయం అవుతున్నాయని ఆయుర్వేద వైద్యవిభాగం విశ్రాంత ప్రొఫెసర్లు డాక్టర్ గురుమూర్తి, డాక్టర్ సీమకుమారి అన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని పిళ్లైయార్ ఆయుర్వేద వైద్యశాల ఆరోవార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గురుమూర్తి, సీమకుమారి మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా ఎన్నో సంప్రదాయ వైద్య విధానాలు వేళ్ల ఏళ్లుగా ప్రజలకు స్వస్థత చేకూరుస్తున్నాయన్నారు.మనదేశంలో ఆయుర్వేదానికి ఐదువేల ఏళ్ల చరిత్ర ఉందని వివరించారు.ఆయుర్వేద వైద్యంలో చెప్పిన అనేక మూల సూత్రాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధికి సంబంధించిన ద్రవ్యాలు, ఆహార తయారీ విధానాలు, చికిత్సలు, నివారణా పద్ధతులు చాలా బాగా ప్రాచుర్యం పొందాయన్నారు. ఆయుర్వేద ఉత్పత్తులకు దేశ విదేశాల్లో మంచి గిరాకీ ఉంటోందన్నారు. పిళ్లైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ గ్రంధి సత్యప్రశాంత్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా తమ వైద్యశాలలో ఆయుర్వేదంలో మల్టీ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. విజయవాడ నగరంలోని ప్రజలే కాకుండా రాష్ట్రం నలుమూలలకు చెందిన రోగులు ఈ ఆయుర్వేద వైద్య సేవలు పొందుతున్నారని వివరించారు. ఆయుర్వేద వైద్యపద్ధతుల్లో అన్ని రోగాలను నయం చేసుకునే పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అనంతరం అతిథుల చేతులమీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గన్నారు.

**వచ్చే నెల నుంచి మాధవ్ బాగ్ సేవలు ప్రారంభం:** మాధవ్‌బాగ్ విభాగం ద్వారా ఆయుర్వేద వైద్యంలో ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రథమంగా వచ్చే నెల నుంచి తమ ఆసుపత్రిలో కార్డియాక్ సేవలను అందించబోతున్నా మని పిళ్లైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ గ్రంధి సత్యప్రశాంత్ వివరించారు. డయాబెటిక్, పిసిఒడి, ఒబేసిటీ తదితర సమస్యలకు వైద్య చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఇవన్నీ కూడా ఇంటిగ్రేటెడ్‌గా వైద్య సేవలను అందించబోతున్నామన్నారు. నాన్ సర్జికల్ కార్డియాటిక్ ట్రీట్మెంట్‌లో భాగంగా కార్డియాక్ డిసీజ్ రివర్సల్ ట్రీట్మెంట్, డయాబెటిక్ రివర్సల్ ట్రీట్మెంట్, హైపర్ టెన్షన్‌కు చికిత్స (బిపి), ఊబకాయం చికిత్స, థైరాయిడ్‌కు చికిత్సలు అందిస్తున్నామని వివరించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188